విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

A.P VISION TV
టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శనివారం 20-09-2025 | సంపుటి : 11 | సంచిక : 222 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# వివిధ బిల్లులకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్

అమరావతి, సెప్టెంబర్ 19: ఏపీ కేబినెట్ సమావేశం మొదలైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో జరుగుతున్న ఈ సమావేశంలో సభలో ప్రవేశపెట్టే వివిధ బిల్లులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దాదాపు 13 అజెండా అంశాలతో ఏపీ కేబినెట్ భేటీ అయ్యింది. ఆగస్టు 31లోగా అర్బన్ లోకల్ బాడీలు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, ఏపీ సీఆర్డీఏ, రాజధాని ఏరియా మినహాయించి అనథరైజ్‌గా నిర్మించిన



భవనాలకు పినలైజేషన్ విధించే ప్రతిపాదనపై కేబినెట్ ఆమోదం తెలిపింది. నాలా ఫీజు రద్దుకు సంబంధించి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌లోని వివిధ చట్టాలను సవరిస్తూ మంత్రిమండలిలో నిర్ణయం తీసుకున్నారు.వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ, తాడిగడప మున్సిపాలిటీగా మార్చే డ్రాఫ్ట్ బిల్లుకు పలు సవరణలు చేస్తూ కేబినెట్‌లో ఆమోదం ముద్రపడింది. రాజధాని అమరావతి ప్రాంతంలో పెద్ద ప్రాజెక్టుల అమలుకు ప్రత్యేక వాహక నౌకలను ఏర్పాటు చేస్తూ మంత్రిమండలిలో నిర్ణయం తీసుకున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1955, ఏపీ మున్సిపాలిటీ యాక్ట్ 1965 లకు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 ను అనుసరించి ఓటర్ల జాబితా తయారీకి మరో మూడు తేదీలను ఖరారు చేసే ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలియజేశారు.రాజధాని అమరావతి పరిధిలో గతంలో 343 ఎకరాలకు సంబంధించి ఇచ్చిన భూ సేకరణ నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకునేందుకు క్యాబినెట్‌లో గ్రీన్ సిగ్నల్ వచ్చింది. లిఫ్ట్ పాలసీ కింద చిన్న సంస్థల ఏర్పాటుకు భూములు కేటాయింపుకు సంబంధించి మంత్రిమండలిలో చర్చించి ఆమోదం తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో పలు భూములను అగ్రికల్చర్ నుంచి నాన్ అగ్రికల్చర్‌కు కన్వర్షన్‌కు సంబంధించి చేసిన ప్రతిపాదనలకు కేబినెట్‌లో ఆమోదముద్ర పడింది. ఆంధ్రప్రదేశ్ జీఎస్టీ బిల్ 2025లో పలు సవరణలు చేస్తూ చేసిన ప్రతిపాదనలకు ఆమోదం తెలపడంతో పాటు.. ఈ అసెంబ్లీ సమావేశాల్లో సభ ముందుకు తీసుకువచ్చే పలు బిల్లులకు కూడా మంత్రిమండలిలో ఆమోదముద్ర పడింది.

# రాష్ట్రంలోని అన్ని నదులని అనుసంధానిస్తా, కరువన్నదే లేకుండా చేస్తా: చంద్రబాబు


అమరావతి, సెప్టెంబర్ 19 : రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నీటిని సమర్థంగా నిర్వహిస్తే ఏ జిల్లాలోనూ కరవు అనే మాట రాదని పేర్కొన్నారు. నదుల అనుసంధానం ద్వారానే నీటి కొరత లేకుండా ఉంటుందని, వ్యవసాయానికి లాభం కలుగుతుందని తాను బలంగా నమ్ముతానని చంద్రబాబు అన్నారు. ఇవాళ ఆయన అసెంబ్లీలో అనేక అంశాలపై మాట్లాడారు. ఇప్పటికే గోదావరి, కృష్ణాని అనుసంధానం చేసాం.. రాష్ట్రంలో ఉన్న అన్ని నదులని అనుసంధానం చేస్తామని హామీ ఇస్తున్నా అని చంద్రబాబు అసెంబ్లీ సాక్షిగా తెలిపారు.సరైన నీటి వినియోగంతో రాష్ట్రంలో 700 టీఎంసీల మేర భూగర్భ జలాలు పెరుగుతాయని చంద్రబాబు చెప్పారు. పదేళ్లలో 439 టీఎంసీలు కృష్ణా డెల్టాకు తీసుకొచ్చామని, డిసెంబరు 25 నాటికి పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. కుప్పం ప్రాంతానికి నీళ్లు తరలించి జలహారతి ఇవ్వడంతో తన జన్మ సార్థకమైందని చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారు.ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా వంశధార వరకు నీళ్లు తరలించవచ్చన్న చంద్రబాబు.. రూ.960 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు 75 శాతం పూర్తయ్యాయని తెలిపారు. అక్టోబరులోనే అనకాపల్లి వరకు ఈ జలాలు తీసుకొస్తామన్నారు. రూ.1425 కోట్లతో ఈ ప్రాజెక్టును పోలవరం కుడి కాలువతో



అనుసంధానించామని చంద్రబాబు వెల్లడించారు.శ్రీశైలంలో నిల్వ చేసిన నీళ్లు సీమ, హంద్రీనీవా, గాలేరు-నగరికి, మల్యాల నుంచి కుప్పం ప్రాంతానికి హంద్రీనీవా జలాలు తరలించామని చంద్రబాబు చెప్పారు. పులివెందులలోని చెరువులకూ నీళ్లందించామని, హంద్రీనీవా ప్రాజెక్టుపై ఇప్పటివరకు రూ.13 వేల కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు తెలిపారు. దీని ద్వారా 40 టీఎంసీల నీళ్లు తరలించగల్గుతున్నామని చంద్రబాబు అన్నారు.

# గత పాలనలో నిర్లక్ష్యమే.. ప్రాజెక్టులు ధ్వంసం: మంత్రి నిమ్మల

అమరావతి, సెప్టెంబర్ 19: జలవనరుల శాఖపై శాసనసభలో స్వల్పకాలిక చర్చ జరిగింది. జలవనులర శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... కూటమి అధికారంలోకి వచ్చాక 10 లక్షల కోట్ల రూపాయాలు అప్పులు వారసత్వంగా వచ్చాయన్నారు. ఒక్క సంవత్సరం వర్షాలు బాగాపడితే రెండు మూడేళ్లు కరవు బారిన పడకుండా ప్రజలను కాపాడుకోవచ్చు అని సీఎం అంటారని తెలిపారు. పోలవరాన్ని గత ప్రభుత్వం ప్రశ్నార్థకం చేసిందని విమర్శించారు. టీడీపీ 72 శాతం పూర్తి చేయగా వీరు అయిదేళ్లలో 2 శాతం పూర్తి చేశారన్నారు. 2027 డిసెంబర్ నాటికి ఆ ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.హంద్రీనీవ ద్వారా కృష్ణమ్మ జలాలను 700కు పైగా కిలో మీటర్లు తీసుకువెళ్లామన్నారు. 2026 జూలైకి వెలుగొండ పూర్తి చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టుల నిర్మాణం చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రెండు సంవత్సరాల్లో ఉత్తరాంధ్రలోని ప్రాజెక్టులు క్లియర్ చేయాలని నిర్ణయించామన్నారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లు మెయింటెనెన్స్ లేకపోతే ఇబ్బంది ఉ



ంటుందన్నారు.గత ప్రభుత్వం గ్రీజు కూడా పెట్టలేదని... దీని వల్ల ప్రాజెక్టులు, గేట్లు కొట్టుకుపోయాయని అన్నారు. మెయింటెనెన్స్ నిమిత్తం 3 విడుతల్లో రూ.800 కోట్లు సిఎం ఇచ్చారని సభలో తెలిపారు. ఐడీసీ లిఫ్ట్ ఇరిగేషన్లలో 1040 ఉంటే వాటిలో 140 మాత్రామే ఇప్పుడు పనిచేస్తున్నాయన్నారు. దీనికి కారణం కూడా గత ప్రభుత్వ నిర్లక్ష్యమే... వాటిని సరిచేస్తున్నామని చెప్పారు. ఏపీని కరవు రహిత రాష్ట్రంగా మార్చాలని ఇరిగేషన్ శాఖను ప్రక్షాళన చేసి ముందుకు తీసుకువెళుతున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు

# బర్త్‌డే గిఫ్ట్.. కదంబ్ మొక్కను నాటిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19: బర్త్ డే గిఫ్ట్‌గా వచ్చిన కదంబ్ మొక్కను స్వయంగా నాటారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. యుకె(యునైటెడ్ కింగ్‌డమ్) రాజు చార్లెస్ ఎఎఎ ప్రత్యేక బహుమతిగా ఇచ్చిన ఈ కదంబ్ మొక్కను 7 లోక్ కల్యాణ్ మార్గ్‌లోని తన అధికారిక నివాసంలో ప్రధాని నాటారు. రెండు దేశాల మధ్య స్నేహం, పర్యావరణ పరిరక్షణ పట్ల ఉమ్మడి నిబద్ధతను ఈ మొక్క సూచిస్తోంది. సెప్టెంబర్ 17 బుధవారం 75వ పుట్టినరోజు జరుపుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కింగ్ చార్లెస్ ఈ మొక్కను బహుమతిగా అందజేశారు. ఇంగ్లాండ్ రాజు చార్లెస్ సమర్పించిన ఈ కదంబ్ మొక్క ప్రధాని నరేంద్ర మోదీ తాజా నినాదం 'ఏక్ పెడ్ మా



కే నామ్' నుంచి ప్రేరణ పొందటం విశేషం. బుధవారం నాడు బ్రిటిష్ హైకమిషన్ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ ద్వారా ఈ గిఫ్ట్ గురించి వివరించింది. 'భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజున కదంబ్ మొక్కను పంపడం పట్ల కింగ్ చాలా సంతోషంగా ఉన్నారు. ప్రధాని మోదీ 'ఏక్ పెడ్ మా కే నామ్' చొరవ నుంచి ప్రేరణ పొందిన ఈ చర్య, పర్యావరణ పరిరక్షణకు వారి ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది' అని హైకమిషన్ తెలిపింది.అంతేకాదు, యుకె హైకమిషన్ పెట్టిన మరొక పోస్ట్‌లో ఈ ఏడాది జులైలో ప్రధాని మోదీ.. యుకె పర్యటన సందర్భంగా కింగ్ చార్లెస్‌కు 'సోనోమా' అనే మొక్కను బహుమతిగా ఇచ్చిన విషయాన్ని కూడా ప్రస్తావించింది.

# భారత్ అమెరికా వాణిజ్య చర్చలు సానుకూలం.. ఎంఈఏ వెల్లడి

న్యూఢిల్లీ: భారత్, అమెరికా దేశాల మధ్య జరిగిన వాణిజ్య చర్చలు సానుకూల దిశగా సాగాయని, పరస్పరం లబ్ధి చేకూరేలా తదుపరి ద్వైపాక్షిక చర్చల ప్రయత్నాలు ముమ్మరం చేసేందుకు ఇరుదేశాలు ఆంగీకరించాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారంనాడు తెలిపింది.ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై భారత్-అమెరికా తొలి రౌండ్ చర్చలు ఇటీవల ముగియడంతో ఎంఈఏ తాజా ప్రకటన చేసింది. భారత్ వస్తువులపై అమెరికా 50 శాతం సుంకం విధించిన అనంతరం ఇరుదేశాల మధ్య చర్చలు జరగడం ఇదే మొదటిసారి.'అమెరికా ప్రతినిధి బ్రెండెన్ లించ్ నేతృత్వంలోని బృందం వాణిజ్య శాఖ ప్రతినిధి బృందంతో ఈనెల 16న సమావేశమైంది. అమెరికాతో ట్రేడ్ డీల్‌పై జరుగుతున్న చర్చలను ముందుకు తీసుకువెళ్లేందుకు ఈ సమావేశం జరిగింది. సానుకూల దిశగా చర్చలు జరిగాయి. తదుపరి చర్చల కోసం ఎదురుచూస్తున్నాం. పరస్పర ప్రయోజనం చేకూరే వాణిజ్య ఒప్పందంపై సాధ్యమైనంత త్వరగా ఒక నిర్ణయానికి వచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేయాలని సమావేశంలో నిర్ణయించారు' అని ఎంఈఓ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు.



# అక్రమ మైనింగ్‌పై సుప్రీం కీలకతీర్పు

## మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం

అమరావతి, ఆగస్టు19: ఓబుళాపురంలో గాలి బ్రదర్స్ అక్రమమైనింగ్‌పై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మైనింగ్ సరిహద్దుల ఖరారుపై జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ధర్మాసనం ఏర్పాటు చేసింది. అక్రమైనింగ్‌పై మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ప్రత్యేక కమిటీకి సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను జనవరికి వాయిదా వేసింది సుప్రీం. గాలి బ్రదర్స్‌కు అనుకూలంగా జగన్ హయాంలో ఇచ్చిన అఫిడవిట్‌ను ఏపీ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. గాలి బ్రదర్స్ మైనింగ్ చేసుకోవడానికి అనుమతించవచ్చంటూ 2022లో జగన్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సరిహద్దు వివాదం ముగిసిందని, మైనింగ్ కొనసాగించడానికి గాలి బ్రదర్స్‌కు అనుమతి ఇవ్వాలని జగన్ సర్కార్ అఫిడవిట్‌లో పేర్కొంది. దాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో అమెకస్ క్యూరీ అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో అమెకస్ క్యూరీ నివేదికను



పరిగణలోకి తీసుకొని జగన్ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు కోర్టుకు సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూత్రా, గుంటూరు ప్రమోద్ కుమార్ తెలిపారు. ఏపీ, కర్నాటక సరిహద్దుల మధ్య వివాదాన్ని తనకు అనుకూలంగా మలుచుకొని అక్రమంగా వేలాది టన్నులు ఇనుప ఖనిజాన్ని తవ్వి ఎగుమతి చేశారు గాలి బ్రదర్స్. ఈ క్రమంలో గాలి బ్రదర్స్‌కు వ్యతిరేకంగా గతంలో ఏపీ ప్రభుత్వం పిటీషన్ దాఖలు చేసింది. ఈ పిటీషన్‌పై గత 15 ఏళ్లుగా సుప్రీంలో విచారణ కొనసాగుతోంది.

# 474 రాజకీయ పార్టీలపై ఈసీ వేటు

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా గుర్తింపులేని రిజిస్టర్డ్ పార్టీలపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి చర్యలు తీసుకుంది. నిబంధనలను ఉల్లంఘించిన 474 పార్టీలను జాబితా నుంచి తొలగించింది. గత ఆరేళ్లుగా ఈ పార్టీలు ఎన్నికల్లో పాల్గొనడం లేనందున ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించింది. మొదటి విడతగా ఆగస్టు 9న 334 రిజిస్టర్ అయిన గుర్తింపులేని రాజకీయ పార్టీలను జాబితా నుంచి ఈసీ తొలగించింది.'సెప్టెంబర్ 18న రెండో విడతలో భాగంగా 474 ఆర్‌యూపీపీలను జాబితా నుంచి తొలగించాం. గత ఆరేళ్లుగా ఈ పార్టీలు ఎన్నికలకు దూరంగా ఉంటున్నాయి. ఈ కారణంగా గత 2 నెలల్లో 808 ఆర్‌యూపీపీలను జాబితా నుంచి తొలగించాం' అని ఎలక్షన్ కమిషన్ తెలిపింది. ఇటీవల వరకూ 2,520 ఆర్‌యూపీపీలు ఉండగా, డీలిస్టింగ్ ప్రక్రియ తర్వాత అవి 2,046కు చేరుకున్నాయి. ప్రస్తుతం 6 గుర్తింపు పొందిన జాతీయ పార్టీలు,67 రాష్ట్ర పార్టీలు ఉన్నాయని ఎన్నికల సంఘం తెలిపింది.



# సంపాదకీయం

శనివారం 20-09-2025

## స్మార్ట్ ఫోన్లపై నియంత్రణ ఏదీ

భారతదేశంలో స్మార్ట్‌ఫోన్‌లు పిల్లల మానసిక, శారీరక భద్రతకు పెనుముప్పుగా మారుతున్నాయి. స్మార్ట్‌ఫోన్ల ద్వారా పోర్నోగ్రఫీ, హింసాత్మక కంటెంట్‌కు వ్యసనపరులవుతున్నారు. ఈ నేరాలు శ్రుతి మించకముందే ప్రభుత్వం వీటి నేపథ్యాన్ని అధ్యయనం చేసి చిన్న పిల్లలకు స్మార్ట్‌ఫోన్‌లు అందుబాటులో ఉండకుండా చర్యలు తీసుకోవాలి. సామాజిక అభ్యసన సిద్ధాంతం ప్రకారం ఇతరులను వ్యక్తులు, ముఖ్యంగా పిల్లలు గమనించడం ద్వారా, అనుకరించడం ద్వారా ప్రవర్తనలను నేర్చుకుంటారు. స్మార్ట్‌ఫోన్‌లలోని హింసాత్మక, అశ్లీల కంటెంట్ నిరంతర వీక్షణం వారిలో ఆ ప్రవర్తనలను సాధారణీకరించడానికి, సున్నితత్వాన్ని కోల్పోవడానికి దారి తీస్తుంది. ఇప్పటికే బ్రిటన్‌లో 16 ఏళ్ల లోపు పిల్లలకు స్మార్ట్‌ఫోన్ల విక్రయాన్ని నిషేదించే ప్రతిపాదనపై చర్చ జరుగుతుంది. భారత్‌లో ఈ పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ఇక్కడ 11 ఏళ్లకే పిల్లలు స్మార్ట్‌ఫోన్‌లు వాడుతూ కాలం గడుపుతున్నారు. పెరుగుతున్న సెల్?ఫోన్? వినియోగం పిల్లల మీద తీవ్రంగా ప్రభావం చూపుతోంది. కొన్నేళ్ల క్రితం చందమామను చూపి భోజనం తినిపించే తల్లులు ప్రస్తుతం స్మార్ట్?ఫోన్?లను చూపిస్తున్నారు. ఇక చదువు పేరుతో స్మార్ట్?ఫోన్? వినియోగానికి అలవాటైన పిల్లలు, యువతీ యువకులు వాటికి పూర్తిగా బానిసలవుతున్నారు. చుట్టూ ఉండే సమాజానికి మరింత దూరమవుతున్నారు. ఫ్యామిలీ మెంబర్లు, బంధువులు, స్నేహితులను కలిసి మాట్లాడే పరిస్థితి అనేదే కనిపించడం లేదు. నిత్యం సెల్‌ఫోన్‌లో రీల్స్, షార్ట్స్ చూస్తూ విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. ఫ్రాన్స్ ప్రభుత్వం 15 ఏళ్లలోపు పిల్లలు సోషల్? మీడియాకు దూరంగా ఉండేలా నిషేధిస్తామని ఆ దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తెలిపారు. పిల్లలపై సోషల్ మీడియా దుష్ప్రభావాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నామన్నారు. చాలా మంది బాలలు చదువుల కోసం, వినోదం కోసం సెల్?ఫోన్?లను వినియోగిస్తున్నారు. ఇటీవల కాలంలో అధిక శాతం మంది ఇళ్లలో వైఫై సౌకర్యం కల్పించడంతో వీటి వినియోగం మరింత పెరుగుతోంది. కరోనా సమయంలో ఆన్‌లైన్ క్లాస్?లతో స్మార్ట్?ఫోన్?లకు అలవాటైన విద్యార్థులు పాఠశాల నుంచి ఇంటికి రాగానే ఫోన్ పట్టుకునే ఉంటున్నారు. తల్లిదండ్రులు హెచ్చరించినప్పటికీ పెడచెవిన పెడుతున్న ధోరణి క్రమంగా పెరుగుతోంది. ఎక్కువసేపు ఫోన్ వాడటం వల్ల శరీర ఒత్తిడి పెరుగుతుందని, ఇది క్రమరహిత హృదయ స్పందన రేటుకు దారితీస్తుందని, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని పరిశోధనలో తేలింది. ముఖ్యంగా "నోమోఫోబియా" వంటి పరిస్థితి – అంటే, ఫోన్ నుండి దూరంగా ఉన్నప్పుడు నాడీగా లేదా ఆందోళనగా అనిపించడం వల్ల గుండెపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. స్మార్ట్‌ఫోన్ నుండి వెలువడే నీలి కాంతి నిద్ర నాణ్యతను కూడా ప్రభావితం చేస్తుంది. ఇది గుండె ఆరోగ్యానికి ముఖ్యమైనది. వేగవంతం చేయడం, రక్తపోటును పెంచడం, హృదయనాళ వ్యవస్థను ప్రభావితం చేయడం ప్రారంభిస్తుంది. మనస్సు పదే పదే ఒత్తిడికి గురైనప్పుడు, శరీరం పోరాటం లేదా పారిపోయే ప్రతిచర్య చురుకుగా మారుతుంది. ఇది హృదయ స్పందనను వేగవంతం చేస్తుంది. నోమోఫోబియా అంటే నో మొబైల్ ఫోన్ ఫోబియా అనేది ఒక వ్యక్తి ఫోన్ లేకుండా భయం, విశ్రాంతి లేకపోవడం వంటి లక్షణాలను అనుభవించే పరిస్థితి. ఈ ఆందోళన నేరుగా మీ నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. దీని కారణంగా, హృదయ స్పందన పెరుగుతుంది. హృదయ స్పందన రేటు సక్రమంగా మారవచ్చు. ఈ పరిస్థితి చాలా కాలం పాటు కొనసాగితే, గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది. రోజుకు 5 గంటలకు పైగా స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగించే వారిలో తక్కువ హృదయ స్పందన రేటు వేరియబిలిటీ ఉందని యూరోపియన్ అధ్యయనం వెల్లడించింది. ఇది గుండె ఆరోగ్యానికి ప్రతికూల సంకేతం. అమెరికాలో కూడా జరిగిన కార్డియాలజీ సమావేశంలో నిపుణులు డిజిటల్ ఒత్తిడి కారణంగా గుండె జబ్బుల ప్రమాదం కొత్త తరంలో వేగంగా పెరుగుతోందని చెప్పారు. నిజానికి బ్రిటన్ కంటే ముందు భారత్‌లో పిల్లలు స్మార్ట్‌ఫోన్ల వాడడంపై కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరముంది. ఇందుకు తల్లిదండ్రుల ఆందోళనను, సూచనలను పరిగణలోకి తీసుకొని చట్టాన్ని రూపొందించాలి. స్మార్ట్‌ఫోన్ల వ్యసనం మన పిల్లల బాల్యాన్ని, మన సమాజ భద్రతను నాశనం చేయకముందే ప్రభుత్వాలు తక్షణమే స్పందించాల్సిన అవసరముంది. సెల "?ఫోన్?కు బానిసలుగా మారే వారు ఎక్కువ మందితో అంతగా కలిసిపోలేరు. సోషల్ మీడియా ప్రపంచంలోనే ఉండేవారు నిజమైన లోకంలో జీవించలేరు. పక్కనున్న రిలేటివ్స్, ఫ్రెండ్స్?ను కలవాలనే ఆసక్తి తగ్గిపోతుంది. ఎవరితోనూ మనసు విప్పి మాట్లాడలేరు. భావాలను కూడా వ్యక్తం చేయలేరు. మానసిక ఎదుగుదల కూడా తగ్గిపోయేటువంటి అవకాశాలు ఉంటాయి' అని గోదావరిఖనికి చెందిన మానసిక వైద్య నిపుణులు రవివర్మ తెలిపారు.

# దసరా బాదుడు షురూ...

హైదరాబాద్, సెప్టెంబర్ 19, దసరా పండుగకు సొంతూరు వెళ్దామనుకుంటున్నారా.. అయితే జేబులో డబ్బులు భారీగా పెట్టుకొండి. మీ దగ్గరున్న మొత్తంలో టికెట్ ధరకే అధికంగా ఖర్చు కానుంది. దసరా పండుగ సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు భారీ షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతోంది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని.. టికెట్ ధరలను భారీగా పెంచేందుకు సిద్ధమయ్యింది. టికెట్ ధర మీద ఒకేసారి అదనంగా 50 శాతం పెంచనుంది. తెలంగాణలో దసరా పెద్ద పండుగ. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎక్కడెక్కడికో వెళ్లిన వారు సైతం దసరా పండుగకు ఇంటికి చేరుకుంటారు. పండుగకు వారం రోజుల ముందు నుంచే ప్రయాణికుల రద్దీ మొదలవుతుంది. ఇక ఆదివారం అనగా సెప్టెంబర్ 21 నుంచి రాష్ట్రంలో విద్యా సంస్థలకు దసరా సెలవులు. దీంతో చాలా మంది సొంతూళ్లకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. దసరా రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ భారీ సంఖ్యలో ప్రత్యేక బస్సులను నడిపేందుకు రెడీ అయ్యింది. దీంతో పాటు పండగ రద్దీని క్యాష్ చేసుకునేందుకు కూడా ఆర్టీసీ సిద్ధమవుతోంది. దసరా పండుగ వేళ ప్రయాణికుల జేబుకు చిల్లు పెట్టేందుకు సిద్ధమైన ఆర్టీసీ బస్ టికెట్ ధర మీద 50 శాతం పెంచాలని నిర్ణయించింది. బతుకమ్మ, దసరా పండగల సందర్భంగా నడిపే ప్రత్యేక బస్సుల్లో టికెట్ ధరలు భారీగా పెరగనున్నాయి. ఈ బస్సుల్లో టికెట్ ఛార్జీ మీద 50 శాత అదనంగా వసూలు చేయాలని ఆర్టీసీ నిర్ణయించింది. దసరా పండుగ నేపథ్యంలో ఈ నెల 20వ తేదీ అనగా శనివారం నుంచి నుంచి అక్టోబరు 2 వరకు దాదాపు 13 రోజుల పాటు 7,754 అదనపు సర్వీసులను నడిపేందుకు ఆర్టీసీ కార్యచరణ రూపొందించింది. సెప్టెంబర్ 20 నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపనుంది. వీటిల్లో మాత్రమే అదనపు ఛార్జీలను వసూలు చేస్తారు. హైదరాబాద్ నుంచి తెలంగాణ వ్యాప్తంగా అలానే ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు కూడా ఈ ప్రత్యేక బస్సులను నడపనుంది. దసరా సందర్భంగా పల్లెవెలుగు సహా అన్ని ప్రత్యేక బస్సుల్లో టికెట్ ధర మీద 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేసేందుకు ఆర్టీసీ రెడీ అయ్యింది. పండగ ముగిశాక తిరుగుప్రయాణాల కోసం అక్టోబరు 5, 6 తేదీలలో కూడా ఆర్టీసీ ప్రత్యేక సర్వీసు ఏర్పాట్లు చేస్తోంది. తెలంగాణలో విద్యాసంస్థలకు ఈ నెల అనగా సెప్టెంబర్ 21 నుంచి దసరా సెలవులు ప్రారంభమవుతాయి. ఈక్రమంలో 20వ తేదీ అనగా శనివారం సాయంత్రం, 21న ఆదివారం నాడు ప్రయాణికుల రద్దీ భారీగా ఉంటుందని ఆర్టీసీ అంచనా వేస్తోంది. శని, ఆదివారం ఈ రెండు రోజుల్లోనే 1,079 ప్రత్యేక బస్సులు తిప్పేందుకు ఆర్టీసీ ఏర్పాట్లు చేస్తోంది. అలానే సెప్టెంబర్ 30న సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 2న దసరా పండుగ ఉండటంతో రద్దీ విపరీతంగా ఉంటుందని ఆర్టీసీ భావిస్తోంది. ఈ క్రమంలో సెప్టెంబర్ 27 నుంచి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఆ మేరకు ఆయా రోజుల్లో పెద్ద సంఖ్యలో ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించారు. ఛార్జీల పెంపు గురించి ఆర్టీసీ యాజమాన్యం మాట్లాడుతూ.. 'జీవో నం.16 ప్రకారం దసరా ప్రత్యేక బస్సుల్లో మాత్రమే 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేస్తాము. రిటర్న్‌లో చాలా వరకు బస్సులు ఖాళీగా రావాల్సిన పరిస్థితి ఉంటుంది. ఈక్రమంలో బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక బస్సుల్లో టికెట్ ధర మీద 50 శాతం అదనంగా వసూలు చేయనున్నాం. అయితే ఆయా రోజుల్లో తిరిగే రెగ్యులర్ సర్వీసుల ఛార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు' అని ఆర్టీసీ తెలిపింది. హైదరాబాద్ సిటీలోని మెయిన్ బస్టాండ్లయిన ఎంజీబీఎస్, జేబీఎస్‌లతో పాటు.. ప్రయాణికుల సంఖ్య భారీగా ఉండే ఉప్పల్ బస్టాండ్, కేపీహెచ్‌బీ కాలనీ, ఉప్పల్ క్రాస్‌రోడ్స్, ఆరాంఘర్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్ వంటి ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది. పోయిన సంవత్సరం అనగా 2024 దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీ 7,137 ప్రత్యేక బస్సులు నడపగా.. ఈ సంవత్సరం అంతకన్నా 617 ఎక్కువ బస్సులు నడపనున్నట్లు పేర్కొంది. ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని వెల్లడించింది.

# అమెరికా పోలీసుల కాల్పుల్లో పాలమూరు యువకుడు మృతి..

### 15 రోజుల తర్వాత వెలుగులోకి ఘటన

మహబూబ్ నగర్ , సెప్టెంబర్ 19,ఉన్నత విద్య, ఉపాధి కోసం అగ్రరాజ్యం అమెరికా వెళ్లిన పాలమూరు యువకుడు.. అక్కడ పోలీసుల కాల్పుల్లో చనిపోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 15 రోజుల క్రితం అనగా సెప్టెంబర్ 3న సదరు యువకుడు చనిపోగా.. గురువారం నాడు ఈ వార్త అతడి తల్లిదండ్రులకు తెలిసింది. జీవితంలో ఎదుగుతాను అంటూ విదేశాలకు వెళ్లిన కొడుకు.. ఇలా అందనంత దూరం వెళ్తాడని భావించలేదంటూ అతడి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మహబూబ్‌నగర్‌కు చెందిన నిజాముద్దీన్ అనే 29 ఏళ్ల యువకుడు సెప్టెంబర్ 3న అమెరికా పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించాడు. కాలిఫోర్నియాలోని శాంటాక్లారాలో ఈ ఘటన జరిగింది. ఏసీ విషయంలో రూమ్‌మేట్‌తో జరిగిన గొడవ కాస్త.. కత్తితో దాడి చేసేందుకు దారి తీసింది. ఈక్రమంలో పోలీసులు లొంగి పోవాల్సిందిగా నిజాముద్దీన్‌కు సూచించారు. కానీ అతడు మాట వినకపోవడంతో కాల్పులు జరిపారు. ఫలితంగా నిజాముద్దీన్ చనిపోయాడు. అతడు మరణించిన రెండు వారాల తర్వాత ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. అది కూడా నిజాముద్దీన్ స్నేహితులు అతడి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో దీని గురించి తెలిసింది. మహబూబ్‌నగర్‌లోని రామయ్యబౌలి, బీకే రెడ్డి కాలనీకి చెందిన నిజాముద్దీన్ 2016లో ఎంఎస్ చేయడానికి అమెరికా వెళ్లాడు. నిజాముద్దీన్ తల్లీదండ్రులైన హసానుద్దీన్, ఫర్జానా బేగం ఇద్దరూ ఉపాధ్యాయులు. తండ్రి ప్రస్తుతం పదవీ విరమణ చేశారు. ఎంఎస్ చేయడానికి అమెరికా వెళ్లిన నిజాముద్దీన్ అక్కడ యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడాలో చేరాడు. ఎంఎస్ పూర్తి చేసిన తర్వాత.. అతడు కాలిఫోర్నియాలోని ఓ కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. 6 నెలల క్రితం ఉద్యోగ ఒప్పందం ముగియడంతో.. దాని గడువు పెంచుకునే ప్రయత్నంలో ఉన్నాడు. ఇదిలా ఉండగా.. ఈ నెల 3న నిజాముద్దీన్‌కి, అతడి రూమ్‌మేట్‌తో ఏసీ విషయంలో గొడవ జరిగింది. ఆ ఆవేశంలో నిజాముద్దీన్.. కూరగాయలు కోసే కత్తితో రూమ్‌మేట్‌ను పొడిచాడు. అరుపులు విన్న చుట్టుపక్కల వాళ్లు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. లొంగిపోవాల్సిందిగా నిజాముద్దీన్‌ని హెచ్చరించారు. కానీ అతడు పోలీసుల మాట వినికపోవడంతో పోలీసులు 4 రౌండ్లు కాల్పులు జరిపారు. ఆ కాల్పుల్లో నిజాముద్దీన్ అక్కడికక్కడే చనిపోయాడు. గాయపడిన రూమ్‌మేట్‌ను ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన జరిగి రెండు వారాలు గడుస్తుండగా.. నిన్న అనగా సెప్టెంబర్ 18, గురువారం ఉదయం కర్ణాటకకు చెందిన ఒక విద్యార్థి నిజాముద్దీన్ తండ్రికి ఫోన్ చేసి అతడు చనిపోయిన విషయం వారికి తెలిపాడు. దాంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. నిజాముద్దీన్ పదేళ్లుగా అమెరికాలోనే ఉంటున్నాడు. త్వరలో ఇండియాకు వస్తానని తల్లిదండ్రులకు చెప్పాడు. ఇంటికి వస్తానన్న కొడుకు.. అనంత లోకాలకు వెళ్లడంతో వారి బాధ వర్ణనాతీతంగా ఉంది. నిజాముద్దీన్ తండ్రి హసానుద్దీన్ మాట్లాడుతూ..'మా కొడుకు 2016లో అమెరికా వెళ్లాడు. ఫ్లోరిడాలో రెండు సంవత్సరాలు చదువుకున్న తర్వాత తనకి జాబ్ వచ్చింది. నాలుగేళ్లు పని చేసిన తర్వాత 2023లో ప్రమోషన్‌తో కాలిఫోర్నియాకు వచ్చాడు. నిజాముద్దీన్ వీసా గడువు ముగియడంతో.. పొడిగిస్తామని చెప్పిన కంపెనీ వాళ్లు ఆ పని చేయలేదు. అయితే అక్కడి ప్రభుత్వ అనుమతితో నిజాముద్దీన్ గత 6 నెలలుగా అక్కడే ఉంటున్నాడు' అని అన్నారు. రూమ్‌మేట్ తరచుగా ఏసీ ఆఫ్ చేస్తుండటంతో గొడవ జరిగిందని నిజాముద్దీన్ తండ్రి చెప్పుకొచ్చారు. నా కొడుకు స్నేహితుడైన.. రాయచూర్‌కు చెందిన సయ్యద్ మొయినుద్దీన్ అనే కుర్రాడు గురువారం ఉదయం ఫోన్ చేసి మాకు ఈ విషయం చెప్పాడు. అంతవరకు మాకు సమాచారం లేదు. ఏం జరిగిందో తెలియాలి. న్యాయం చేయాలి. దీనిపై విదేశాంగమంత్రికి ఫిర్యాదు చేస్తాం తెలిపారు. న్యాయం చేయాలని ఆయన కోరుతున్నారు.

# వరంగల్ కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు

వరంగల్, సెప్టెంబర్ 19, వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో మళ్లీ రచ్చ మొదలైంది. ఆధిపత్య పోరు మరోసారి బయటపడింది. భద్రకాళి అమ్మవారి ఆలయ పాలకమండలి ఏర్పాటు మంత్రి కొండా సురేఖకు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి మధ్య అగ్గి రేపింది. అమ్మవారి ఆలయం పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ఉన్న క్రమంలో? అక్కడి కార్యకర్తలు పదవుల మీద ఆశలు పెట్టుకున్నారు. ఇదే సమయంలో దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న కొండా సురేఖ అనుచరులు సైతం లైన్‌లోకి వచ్చారు. దీంతో? మొత్తం 16 మంది ఉన్న కమిటీలో ఏడుగురు సభ్యులను సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈస్ట్ నుంచి నియమించారు. ఇక నాయిని ప్రాతినిధ్యం వహిస్తున్న వెస్ట్ నుంచి ఐదుగురికే చోటు దక్కింది. మిగిన ఇద్దరిలో అమ్మవారి ఆలయం ప్రధాన పూజారి.. ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు ఉంటారు. ఇదే ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి కోపం తెప్పించిందట. వాస్తవానికి ఆలయం ఉన్న వెస్ట్ నియోజకవర్గానికే ఏడు పదవులు ఇవ్వాలనుకున్నారట. అలా కాకుండా ఈస్ట్‌కు ప్రాధాన్యం ఇవ్వడం, లోకల్ ఎమ్మెల్యేగా?. కనీసం తనను సంప్రదించకుండా మంత్రి కొండా సురేఖ కమిటీ సభ్యుల్ని ఎలా నియమిస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారాయన. తాను ఏం చేసినా నడుస్తుందని కొండా అనుకుంటే కుదరదని కూడా ఫైరైపోయారాయన. దేవాదాయశాఖకు మంత్రి అయినంత మాత్రానా ఏదైనా చేయొచ్చా..? అని నిలదీశారు. అయితే? ఈ కామెంట్స్ మీద సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు కొండా సురేఖ. నాయిని రాజేందర్ రెడ్డి అదృష్టం కొద్దీ గెలిచిన ఎమ్మెల్యే అని అన్నారు. ఆయన గురించి కామెంట్ చేయడం అనవసరం అంటూనే? దేవాదాయశాఖ మంత్రిగా ఇద్దరికి పదవులు ఇచ్చే స్వేచ్ఛ నాకు లేదా అని ప్రశ్నించారు. వాళ్ళు పేర్లు ఇవ్వరు, ధర్మకర్తల మండలిని ఫైనల్ చేయనివ్వరు అని మండిపడ్డారు. అందుకు నాయిని కూడా తగ్గేదేలే అంటూ? ఎవరి పరిధిలో వారు వ్యవహరిస్తే మంచిదని మంత్రిని హెచ్చరించారు. నేను కూడా నాలుగు పార్టీలు మారి ఉంటే నాలుగు సార్లు ఎమ్మెల్యే అయ్యే వాడినేమోనంటూ సెటైర్లు వేశారు. మంత్రి హోదాలో ఉన్నప్పుడు నియోజకవర్గంలోని అందర్నీ కలుపుకొని వెళ్ళాలిగానీ? ఇలా గిల్లికజ్జాలు కరెక్ట్ కాదంటూ రియాక్ట్ అయ్యారు నాయిని. మంత్రి వైఖరి మీద పీసీసీ చీఫ్‌కు ఫిర్యాదు చేసినట్టు చెప్పుకొచ్చారాయన. మొదట్నుంచి పార్టీలో ఉన్నవాళ్ళ మీద నాలుగు పార్టీలు తిరిగి వచ్చిన వాళ్ళ పెత్తనం ఏంటంటూ ఘాటుగా రియాక్ట్ అయ్యారు ఎమ్మెల్యే. ఇక లాభం లేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గరే ఈసారి విషయం తేల్చుకుంటానని రాజేందర్‌రెడ్డి తన అనుచరులతో అంటున్నట్టు తెలిసింది. అంతకు ముందు కూడా?. భద్రకాళి అమ్మవారికి బోనాల సమర్పణ ప్రతిపాదన విషయంలో మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాయిని మధ్య విభేదాలు తీవ్రమయ్యాయి. వందల ఏళ్ళ నుంచి ఇక్కడ బోనాల సంప్రదాయం లేదని, అలాంటిది మంత్రి కొత్తగా ప్రతిపాదిస్తూ? సాంప్రదాయాన్ని మంటగలుపుతున్నారంటూ? ఎమ్మెల్యేతో పాటు ఆలయ పూజారులు, భక్తులు తీవ్రంగా వ్యతిరేకించడంతో సురేఖ వెనక్కి తగ్గారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నామినేటెడ్ పోస్టుల భర్తీ, పార్టీ పదవుల భర్తీ విషయంలో ఇరువర్గాల మధ్య పోరు కొనసాగుతూనే ఉంది.

# దిగొస్తున్న అమెరికా...

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19, అత్యధిక సుంకాల తర్వాత భారత్, అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఇండియాపై అమెరికా 50 శాతం సుంకాలు విధించిన తర్వాత ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మధ్య దూరం కాస్త పెరిగిందనే చెప్పాలి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ప్రశంసిస్తూ డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ తనకు చాలా క్లోజ్ అంటూ పేర్కొన్నారు. సెప్టెంబర్ 17న మోదీ పుట్టిన రోజు సందర్భంగా మోదీకి ఫోన్ చేసిన మాట్లాడినట్లు ట్రంప్ వెల్లడించారు. "నేను ఇండియాకి, మోదీకి చాలా క్లోజ్. మొన్న మోదీతో మాట్లాడాను. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాను. మాకు చాలా మంచి సంబంధం ఉంది" అని ట్రంప్ పేర్కొన్నారు. ఇప్పటికే సుంకాల ఉద్రిక్తతలను పరిష్కరించే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి భారత్, అమెరికా చర్చలు జరుపుతున్నాయి. నవంబర్ 30 తర్వాత వాషింగ్టన్ 25 శాతం జరిమానా సుంకాలను ఉపసంహరించుకోవచ్చని ప్రధాన ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్ అన్నారు. ట్రంప్ తాజా వ్యాఖ్యలు గతంలో ఆయన ఇండియా గురించి చేసిన ప్రకటనలకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయి. రష్యాతో చమురు వ్యాపారంపై ఇండియాపై ఆయన విమర్శలు చేస్తూనే ఉన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధానికి పుతిన్‌కు నిధులు సమకూర్చడంలో ఇండియా సహాయపడుతుందని ఆరోపించారు. ఇదే కారణంగా ఆయన భారత దిగుమతులపై అదనంగా 25 శాతం సుంకాలను విధించి, మొత్తం సుంకాలను 50 శాతానికి పెంచారు. కానీ, ఇప్పుడు రెండు దేశాల మధ్య వాణిజ్య చర్చలు తిరిగి ప్రారంభం కావడంతో పాటు ఇద్దరు నాయకుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొంది. ట్రంప్ శుభాకాంక్షలకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రధాని మోదీ చర్చల గురించి ప్రస్తావిస్తూ "భారత్ –అమెరికా సమగ్ర, ప్రపంచ భాగస్వామ్యాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని వెల్లడించారు.

# అమెరికాలో మాంద్యం ముప్పు

న్యూయార్క్ , సెప్టెంబర్ 19,)అమెరికాలో మాంద్యం ముప్పు పెరుగుతోంది, కాబట్టి అక్కడి కేంద్ర బ్యాంకు యూఎస్ ఫెడరల్ రిజర్వ్ కీలక నిర్ణయం తీసుకుంది. పెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. అంటే ఇప్పుడు అమెరికాలో రుణాలు తీసుకోవడం మునుపటి కంటే కొంచెం చౌకగా ఉంటుంది. ఈ సంవత్సరం చివరి నాటికి మరో రెండుసార్లు వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని ఫెడరల్ రిజర్వ్ సూచించింది. వాస్తవానికి, అమెరికాలో జాబ్ మార్కెట్ గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయి. కొత్త ఉద్యోగాల కల్పన వేగం నెమ్మదించింది. నిరుద్యోగం పెరుగుతోంది. కాబట్టి, వడ్డీ రేట్లను తగ్గించడం ద్వారా ప్రభుత్వం పెట్టుబడులు, వినియోగాన్ని ప్రోత్సహించాలనుకుంటోంది. రుణాలు, హోమ్ లోన్ల ఇఓఎ తగ్గుతుంది. దీనివల్ల ప్రజల ఖర్చు చేసే సామర్థ్యం పెరుగుతుంది. విదేశీ పెట్టుబడిదారులు మళ్ళీ అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల వైపు మొగ్గు చూపవచ్చు, దీనివల్ల స్టాక్ మార్కెట్లో వృద్ధి ఉండవచ్చు. బంగారం–చమురు వంటి వస్తువుల ధరలలో హెచ్చుతగ్గులు ఉండవచ్చు. ఉద్యోగ సృష్టి మందగించడం, పని గంటలు తగ్గడం, నల్లజాతి కార్మికుల్లో నిరుద్యోగం పెరగడంపై పెరుగుతున్న ఆందోళనల వేళ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాయిటర్స్ పేర్కొంది. ఈ హెచ్చరిక సంకేతాలతో నిర్ణయం తీసుకున్నట్టు ఫెడరల్ రిజర్వ్ చైర్ జెరోమ్ పావెల్ అన్నారు. "ప్రమాదరహిత మార్గాలు లేవు . ఏమి చేయాలో చాలా స్పష్టంగా లేదు'' అని పావెల్ వ్యాఖ్యానించారు, ఫెడ్ గరిష్ఠ ఉపాధి లక్ష్యంతో ద్రవ్యోల్బణ నియంత్రణను సమతుల్యం చేయాలి అని పేర్కొన్నారు. నిరుద్యోగ రేటును స్థిరంగా ఉంచడానికి అవసరమైన స్థాయి కంటే నియామక వేగం పడిపోయిందని పావెల్ అంగీకరించారు. పరిమిత నియామకాలు, తొలగింపులలో స్వల్ప పెరుగుదలతో కలిపి, నిరుద్యోగం త్వరగా మరింత పెరుగుతుందని హెచ్చరించారు. "మైనారిటీ నిరుద్యోగం పెరుగుతుండటాన్ని చూస్తున్నారు. మొత్తం మీద తక్కువ జీతాల ఉద్యోగ సృష్టితో పాటు, మార్జిన్‌లో, కార్మిక మార్కెట్ బలహీనపడుతోందని తెలుస్తోంది. ఇకపై అది మృదువుగా ఉండాల్సిన అవసరం లేదు," అని ఆయన అన్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రేటు తగ్గింపు, ఆర్థిక వ్యవస్థ వృద్ధిని ప్రోత్సహించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రేట్లను మరింత తగ్గించడానికి మార్గం సుగమం చేస్తుందని విశ్లేషకులు గురువారం తెలిపారు. బెంచ్‌మార్క్ వడ్డీ రేటును 4 శాతం నుంచి 4.25 శాతం శ్రేణికి తీసుకువచ్చే కోతను ప్రకటిస్తూ, ఈ సంవత్సరం మరో రెండు కోతలు ఉండవచ్చని ఫెడ్ సూచించింది. వడ్డీ రేటు తగ్గింపు, స్వల్పకాలిక మెచ్యూరిటీల కోసం ప్రభుత్వ సెక్యూరిటీల జారీని సమతుల్యం చేయడం ద్వారా కంపెనీలు, సాధారణంగా ఆర్థిక వ్యవస్థకు రుణ ఖర్చులు తగ్గించడం ద్వారా ఆశించిన ప్రభావాన్ని పొందవచ్చని సహ వ్యవస్థాపకుడు విశాల్ గోయెంకా అన్నారు. ''ఈ ఆర్థిక సంవత్సరంలో మరిన్ని రేటు కోతల అంచనాతో బాండ్లలో పెట్టుబడి పెట్టడానికి మంచి సమయం" అని ఆయన పేర్కొన్నారు. మార్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్‌లో గ్లోబల్ ఈక్విటీస్ హెడ్ అరిందం మండల్ ప్రకారం, ఈఖాఓఆ చర్య 25 బేసిస్ పాయింట్ల కోతతో అంచనాలకు అనుగుణంగా ఉంది, అవసరమైతే మిగిలిన సంవత్సరంలో మరో 2 కోతలను సూచిస్తుంది. ఈ సంవత్సరం చివరి నాటికి నిరుద్యోగిత రేటు 4.5 శాతానికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నందున ఉద్యోగాల సంఖ్య కీలకం. సుంకాల కారణంగా ధరలు స్వల్పకాలంలో పెరుగుతాయని మాత్రమే కాకుండా, ద్రవ్యోల్బణం 2 శాతం కంటే ఎక్కువగా ఉంటుందని వారు అంచనా వేస్తున్నందున ద్రవ్యోల్బణం ఆధారిత వ్యాఖ్యానం ఆసక్తికరంగా ఉంది, ఇది 2027 వరకు ఫెడ్ లక్ష్య ద్రవ్యోల్బణం. ఇది 7 సంవత్సరాల వరుస ద్రవ్యోల్బణం లక్ష్యం కంటే ఎక్కువగా ఉంటుందని సూచిస్తుంది" అని ఆయన వివరించారు.

# రష్యాలో భారీ భూకంపం

మాస్కో, సెప్టెంబర్ 19, రష్యాలో అర్ధరాత్రి భారీ భూకంపం సంభవించింది. పెట్రోపావ్లోవ్స్- కామ్చట్కా ప్రాంతంలో భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై ఈ భూకంపం తీవ్రత 7.8గా నమోదు అయినట్లు అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. భారీ భూకంపం సంభవించడంతో సునామీ వార్నింగ్ జారీ చేసింది. పలుచోట్ల భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వివరాలు వెల్లడించలేదు. భారీ భూకంపం కారణంగా ప్రజలు భయాందోళనకు గురయ్యారు. భూకంపానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. ఇందులో ఇంట్లో ఫర్నిచర్, లైట్లు వేగంగా కదులుతున్నట్లు కనిపిస్తున్నాయి. వారం రోజుల కిందట కూడా రష్యాలో భారీ భూకంపం సంభవించింది. కామ్చట్కా ప్రాంతంలో 7.4 తీవ్రతతో భూకంపం సంభవించింది. అనంతరం అధికారులు సునామీ హెచ్చరిక జారీ చేశారు. ఇండోనేషియాలోనూ శుక్రవారం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.3గా నమోదైంది. సెంట్రల్ పపువా ప్రావిన్స్, పశ్చిమ పపువాలో శుక్రవారం వేకువ జామున పలుచోట్ల భూమి కంపించింది. 28 కి.మీ దూరంలో, 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది.రష్యాలోని కామ్చట్కాలో సంభవించిన భూకంపం వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రోడ్ల మీద ఆపిన కార్లు సైతం భూకంపం తీవ్రతకు ఊగిపోవడం వీడియోలో చూడవచ్చు. వరుస భూకంపాలతో ఈ ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

# కేసీఆర్ చాణుక్య వ్యూహం

హైదరాబాద్, సెప్టెంబర్ 19, తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ఒక అపార చాణక్యుడిలా గుర్తింపు పొందాడు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తర్వాత ప్రజలకు దూరంగా ఉంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన రెండేళ్లు పూర్తి అవుతున్న తరుణంలో కేసీఆర్ మళ్లీ యాక్టీవ్ అవుతున్నారు. ప్రజల్లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ బలహీనతలను ఉపయోగించి పార్టీని బలోపేతం, పునర్నిర్మించడంపై దృష్టి పెట్టారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ గెలిచి అధికారంలోకి వచ్చే వ్యూహం రూపొందిస్తున్నారు. రేవంత్ రెడ్డి పాలనలో పెరిగిన అసంతృప్తి, ఇరిగేషన్ సమస్యలు, ఆర్థిక సంక్షోభాలు ? ఇవన్నీ కేసీఆర్ దీర్ఘకాలిక ఆలోచనలో భాగమే.2023 ఎన్నికల ఓటమి తర్వాత, కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోకి వెళ్లిపోయారు. ఇది కేవలం ఆరోగ్య సమస్యలు లేదా డిమోరలైజేషన్ కాదు ? ఇది ఒక ఆచరణాత్మక మౌనం. రేవంత్ రెడ్డి 'స్వయం నిర్బంధన' అని ఎగతాళి చేసినప్పటికీ, ఈ దూరం వారికి ప్రభుత్వ చర్యలను దగ్గరగా పరిశీలించే అవకాశాన్ని ఇచ్చింది. ఫలితంగా, కాంగ్రెస్ పాలనలోని లోపాలు ? రైతుల రుణమాఫీలో ఆలస్యం, రైతు బంధు చెల్లింపుల ఆలస్యం, హైడ్రా ద్వారా రియల్ ఎస్టేట్‌లో క్షీణత ? ఇవన్నీ బీఆర్ఎస్‌కు ఆయుధాలుగా మారాయి. ఈ మౌనం, పార్టీ క్యాడర్‌లో ఆందోళన కలిగించినప్పటికీ, కేసీఆర్‌కు 'తెలంగాణ బాపూ' ఇమేజ్‌ను పునరుద్ధరించే సమయాన్ని ఇచ్చింది. ఇటీవలి పోల్స్‌లో కూడా, ప్రజలు కేసీఆర్‌ను 'ఫామ్‌హౌస్' కంటే 'పబ్లిక్ గవర్నెన్స్'కు ప్రిఫర్ చేశారు, ఇది కాంగ్రెస్ స్వయం?పోల్‌లో కూడా స్పష్టంగా కనిపించింది.బీఆర్ఎస్ పునరుద్ధరణకు కేసీఆర్ రూపొందించిన ప్లాన్, గ్రాస్‌రూట్ స్థాయిలో ప్రారంభమై, రాష్ట్రవ్యాప్త చర్చలతో ముగుస్తోంది. 2025 ఫిబ్రవరిలో పార్టీ సిల్వర్ జూబిలీ జరుపుతూ, వారు మెంబర్‌షిప్ డ్రైవ్‌ను ప్రారంభించారు, ఇది కేవలం సంఖ్యలు పెంచడం కాదు ? ప్రజల అసంతృప్తిని రాజకీయ ఊపందుకునేందుకు ఉద్దేశించినది. రైతు ఆత్మహత్యలు, ఆటో డ్రైవర్ల సమస్యలు, విద్యార్థుల అభ్యంతరాలు ? ఇవి పార్టీ సమావేశాల్లో చర్చనీయాంశాలుగా మారాయి. కేసీఆర్, 'కాంగ్రెస్ పాలనలో ప్రజలు బాధపడుతున్నారు, మేము వారి పక్షంలో నిలుస్తాం' అని ప్రకటించారు. కేటీఆర్, 'మా తండ్రి సరైన సమయంలో రావడం తెలుసు' అని చెప్పడం, వారి కుటుంబ వ్యూహాన్ని సూచిస్తుంది ? కేసీఆర్ లీడర్‌షిప్‌లో, కేటీఆర్ యువతను టార్గెట్ చేస్తూ పార్టీని ముందుకు నడిపిస్తారు.

# నేతలకు పండుగల భయం

అదిలాబాద్, సెప్టెంబర్ 19, ఆదిలాబాద్ జిల్లాలో రాజకీయ నాయకులకు విచిత్రమైన సమస్య వచ్చి పడిందట. పండగ అన్న మాట వినిపిస్తే చాలు? నిద్రలో కూడా ఉలిక్కిపడి లేస్తున్నారట. ఎవరికి వారు పండగల్ని హాయిగా, జాలీగా, కుటుంబ సమేతంగా చేసుకుంటుంటే? వీళ్ళకు మాత్రం అదీఇదీ అని లేదు. ఏదో ఒకటి పండగ అన్న మాట వినిపిస్తే చాలు దిగాలుగా ఫేస్‌లు పెట్టేసి జేబులు తడుముకుంటున్నట్టు చెప్పుకుంటున్నారు. మరీ ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో టిక్కెట్లు ఆశిస్తున్న నేతలకే ఈ సమస్య ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తోంది. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ..కౌన్సిలర్? ఇలా పోస్ట్ ఏదైనాసరే? లోకల్ బరిలో నిలవాలనుకున్న నాయకులు జనం దృష్టిలో పడటం కోసం చాలా రోజుల నుంచి కాస్త చెయ్యి విసరడం మొదలు పెట్టారట. మొదట్లో ఇది బాగానే ఉన్నా అంతా ఆహో ఓహో అన్నా ఎన్నికలు ఆలస్యం అయ్యే కొద్దీ? ఉన్నది ఖర్చయిపోతూ రేపు ఎలక్షన్స్ ఖర్చులు ఎలాగన్న టెన్షన్ కూడా కొందరిలో మొదలైందంటున్నారు. ముందు అలవాటు చేసి ఇప్పుడు మానేస్తే రేపు పోలింగ్ బూత్‌లో తేడా కొడుతుందని, అలాగని ప్రతి పండక్కి జనం కోసం ఖర్చు పెట్టాలంటే తడిసి మోపెడవుతోందని సణుక్కుంటున్నట్టు సమాచారం. వీటన్నిటికీ మించి రాబోయేది దసరా పండగ. మందు, ముక్క, ఆ లెక్కే వేరుగా ఉంటుంది.చాలా ఏరియాల్లో. దాంతో దసరా అన్న మాట వింటేనే తడిసిపోతోందట జిల్లాలోని స్థానిక నాయకులకు. దాదాపు ఏడాదిన్నర నుంచి అవిగో ఎన్నికలు, ఇవిగో ఎన్నికలంటూ ప్రచారం జరగడం, నాయకులు అలర్టయిపోయి జేబులో చేతులు పెట్టడం, తర్వాత తూచ్ ఎలక్షన్స్ ఇప్పుడు కాదు అడం షరా మామూలు కావడంతో నాయకుల్లో కలవరం పెరుగుతున్నట్టు చెప్పుకుంటున్నారు. త్వరలోనే ఎన్నికలు జరుగుతాయి కదా అనుకుంటూ?నిరుడు వినాయక చవితికి అడిగిన వాళ్ళకు అడిగినట్టు మండపాల ఖర్చులు, అన్నదానాలు, విగ్రహాల కోసం చందాలు? ఇలా బాగా ఖర్చు చేశారు నేతలు. ఆ తర్వాత దసరా వచ్చింది. అప్పుడు మందు, మటన్, కొన్ని చోట్ల మహిళలకు చీరల పంపిణీలు కూడా జరిగాయి. ఇలా ప్రతిపండక్కి ఇచ్చుకుంటూ పోతున్నారు తప్ప ఎలక్షన్స్ మాత్రం జరగడం లేదు. అలా ఏడాది గడిచిపోయి తిరిగి వినాయకచవితి వచ్చింది. సేమ్ సీన్ రిపీట్. మళ్ళీ దసరా కూడా ముంచుకొస్తోంది. మళ్ళీ యువతను ఆకట్టుకునేందుకు విన్యాసాలు, మహిళలకైతే బతుకమ్మ కానుకలు? ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాడంత లిస్ట్. లక్షల్లో ఖర్చు కళ్ళ ముందు కనిపిస్తూ.. ఆశావహులకు నిద్ర పట్టడం లేదట. పోనీ ఇవ్వకుండా ఆపేద్దామంటే? నిరుడు ఇచ్చి ఇప్పుడు ఆపేస్తే? రేపు పోలింగ్ బూత్‌లో బోల్తాపడతామన్న భయంగా ఉందట.

దీంతో కొందరైతే? ఫ్రస్ట్రేషన్‌లో ఆ స్థానిక సంస్థల ఎన్నికలేవో వెంటనే జరిపించొచ్చుకదా మాకు గొడవ వదిలిపోతుంది అంటూ ప్రభుత్వాన్ని తిట్టుకుంటున్నారట. తిర్యాణి మండలంలో ఓ నేత అడగ్గానే ఒక్కో వినాయక మండపానికి వేలకు వేలు ఇచ్చేశారట. మామూలుగా పిల్లికి బిచ్చమేసే అలవాటులేని వ్యక్తి అలా ఎందుకు చేశాడని ఆరా తీస్తే? సార్ జడ్పీటీసీ కానీ, ఎంపీపీ గానీ అవ్వాలని ఆశిస్తున్న తేలిందట.తాండూరు మండలంలో ఓ పార్టీ నుంచి జడ్పీటీసీ టిక్కెట్టు ఆశిస్తున్న నేత ఇప్పటికే పది లక్షల వరకు ఖర్చు చేసినట్టు సమాచారం. ప్రతి చోట ఇలాంటి బాపతు చాలామందే ఉన్నారు. మొన్ననే వినాయక చవితి పేరుతో చేతిచమురు వదిలించుకున్న వాళ్ళంతా ఇప్పుడు దసరా పండగ పేరు వింటేనే దడుసుకుంటున్నారట. ఓవైపు ఆల్రెడీ పాలిటిక్స్‌లో ఉన్నవాళ్ళ సంగతి అలా ఉంటే మరోవైపు కొత్తగా ఎంట్రీ ఇద్దామనుకుంటున్న వాళ్ళు మాత్రం అస్సలు తగ్గేదేలే అంటున్నట్టు తెలుస్తోంది. మంచిర్యాల జిల్లాలో ఓ ఉద్యోగి రాజకీయాల్లోకి వచ్చే ప్రయత్నాల్లో భాగంగా సేవా కార్యక్రమాలతో పాటు వినాయక మండపాల కోసం లక్షలు ఖర్చు పెట్టినట్టు చెప్పుకుంటున్నారు. అటు కొమురం భీం జిల్లాలో సైతం ఓ ప్రభుత్వ ఉద్యోగి కుటుంబం సేవ పేరుతో? జనం మీద ఎక్కడలేని ప్రేమ ఒలకబోస్తోందట. ఇలాంటి వాళ్ళంతా ఆశావహుల్ని టెన్షన్ పెడుతున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్నదంతా పండగల సీజనే కావడంతో.. నాయకులు బ్యాంక్ బేలన్స్ తలుచుకుని దిగులుపడుతున్నట్టు సమాచారం. ఫైనల్‌గా వీళ్ళందరిదీ ఒకటే మాట. ఆ లోకల్ బాడీస్ ఎలక్షన్స్ ఏవో త్వరగా పెట్టేయండయ్యా బాబూ? అని

# లోకల్ పోరు ఇంతింతకాదయా

హైద్రాబాద్, సెప్టెంబర్ 19, ఇప్పుడు బిహార్ ఎన్నికల వేడి తెలంగాణకు తాకుతోంది. దీంతో రేవంత్ సర్కార్..లోకల్ పోరుకు వెళ్లేందుకు జంకుతుందట. కారణం బీసీ కోటా. ఈ అంశం ఇప్పుడు నేషనల్ ఎజెండా అయిపోయింది. తెలంగాణలో ఆల్రెడీ బీసీ రిజర్వేషన్లు ఇంప్లిమెంట్ చేశామని చెప్పుకునేందుకు రెడీ అయింది కాంగ్రెస్. కానీ ఇక్కడ సీన్ రివర్స్‌లో ఉంది. రాష్ట్రప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉంది. గవర్నర్ దగ్గర ఆర్డినెన్స్ ఆగిపోయింది.ఇక బీసీ రిజర్వేషన్లపై రేవంత్ సర్కార్ జీవో జారీ చేసేందుకు రెడీ అవుతోందన్న లీకులు బయటికి వచ్చాయి. కానీ స్థానిక పోరు అంటేనే కాంగ్రెస్ వణికిపోతుందట. ఓవైపు యూరియా కష్టాల..ఇంకోవైపు వానలు, వరదలు, సర్కార్ హామీలు..అన్నీ కాంగ్రెస్‌ను కలవరపెడుతున్నాయి. ఇవన్నీ ఇంటర్నల్ విషయాలే అయినా..నేషనల్ ఇష్యూగా కాంగ్రెస్‌ను కలవరపెడుతున్న అంశం బీసీ రిజర్వేషన్లు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అయితే రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ఏ ప్రయత్నాలు సక్సెస్ కాకపోవడంతో.. అటు రాష్ట్రపతి, ఇటు గవర్నర్ ఇద్దరి దగ్గర పెండింగ్ లిస్ట్‌లో ఉండిపోయింది బీసీ రిజర్వేషన్ల అంశం. ఇది ఇలా ఉంటే.. సెప్టెంబర్ 30 లోపు లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్ట్ డెడ్ లైన్ పెట్టింది. కానీ అంతలోపే ఎన్నికలకు వెళ్దామంటే..బిహార్ ఎన్నికలు కాంగ్రెస్‌కు గుబులు పుట్టిస్తున్నాయట.రాష్ట్రపతి దగ్గర బిల్లు, గవర్నర్ దగ్గర ఆర్డినెన్స్ పెండింగ్‌లో ఉంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేస్తూ పాస్ చేసిన బిల్లు కూడా పెండింగ్‌లోనే ఉండిపోయింది. పోనీ జీవో ద్వారా బీసీ రిజర్వేషన్లు ఇద్దామంటే కోర్టుల్లో నిలబడే పరిస్థితి కనిపించడం లేదు. అలా అని బీసీ రిజర్వేషన్లు ఇవ్వకుండా లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహిద్దామనుకుంటే బిహార్ ఎన్నికలు కాంగ్రెస్‌కు సవాల్ మారాయి. అక్కడ కూడా?బీసీలకు 42 శాతం ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలన్న ఒత్తిడి కాంగ్రెస్‌పై వస్తోంది. కాంగ్రెస్ నేతృత్వంలోని మహాఘడ్‌బంధన్..ఖీఏఅ–కాంగ్రెస్–లెఫ్ట్ అలయన్స్‌కు బీసీ రిజర్వేషన్లు సవాల్‌గా మారే అవకాశం ఉంది.ఇప్పటికే..బీసీ కులగణన, 42 శాతం రిజర్వేషన్ అంశంపై..తెలంగాణ మోడల్‌గా కాంగ్రెస్ జాతీయ స్థాయిలో ప్రచారం చేసింది. ఈ అంశంపై బీసీలను అట్రాక్ట్ చేయడంలో కాంగ్రెస్ కొంత సక్సెస్ అయ్యింది. దీంతో మోదీ సర్కార్ కూడా వచ్చే జనగణనలో..కులగణన చేస్తామంటూ ప్రకటించింది. ఈ సమయంలో ఇక్కడ పార్టీ ద్వారా బీసీలకు టికెట్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్తే..బిహార్‌లో కూడా..ఇదే అంశం..కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలకు ఆయుధంగా మారే అవకాశం ఉంది.ఇది సొంత కూటమిలో కూడా..బీసీ నేతల అసంతృప్తి దారి తీయొచ్చు. దీంతో బిహార్ ఎన్నికల తర్వాతే పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని డిసైడ్ అయిందట కాంగ్రెస్ పార్టీ. అందుకోసం హైకోర్టును మూడు నెలల గడువు కోరేందుకు ఇప్పటికే అన్ని అస్త్రాలను సిద్ధం చేసి పెట్టుకుందట. పైకి బీసీ రిజర్వేషన్ల ఇద్దామంటే అడ్డంకులు ఉన్నాయని చెప్తున్నా..బిహార్ ఎన్నికలే కాంగ్రెస్‌కు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయట. మరి బిహార్ ఎలక్షన్స్ తర్వాతైనా కాంగ్రెస్ సర్కార్ లోకల్ బాడీ పోల్స్ నిర్వహిస్తుందో ఇంకా టైమ్ తీసుకుంటుందో వేచి చూడాలి మరి.

# సిద్ధిపేటకు బై పాస్...

మెదక్, సెప్టెంబర్ 19,మెదక్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య అనేది రోజురోజుకూ పెరిగిపోతోంది. రెండు జాతీయ రహదారులు పట్టణం గుండా వెళ్తుండటం.. బైపాస్ రోడ్డు లేకపోవడంతో స్థానిక ప్రజలతో పాటు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీని కారణంగా ట్రాఫిక్ రద్దీ పెరగడమే కాకుండా.. ప్రమాదాలు కూడా ఎక్కువ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జిల్లా వాసులకు శుభవార్త చెప్పింది. బైపాస్ రహదారి నిర్మాణం కోసం సమగ్ర నివేదిక సిద్ధం చేసేందుకు బిడ్లు ఆహ్వానించింది. దీంతో త్వరలో ఈ సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉంది.మెదక్ పట్టణం గుండా రెండు జాతీయ రహదారులు (నేషనల్ హైవేలు) దూసుకుపోతున్నప్పటికీ.. ఇప్పటికీ బైపాస్ లేకపోవడం స్థానికులకు, వాహనదారులకు పెద్ద సవాల్‌గా మారింది. ప్రతిరోజూ వేలాది వాహనాలు ఒకే దారిని వాడుతుండటంతో ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా పెరిగింది. దీనితో పాటు ప్రమాదాలు పెరిగి, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది.బైపాస్ రహదారి అవసరాన్ని గుర్తించి... ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం సమగ్ర నివేదిక (డీపీఆర్) సిద్ధం చేసేందుకు బిడ్లు ఆహ్వానించింది. ఇది అమల్లోకి వస్తే.. నగరంలో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గి, వాహనదారుల ప్రయాణం సులభమవుతుంది. మెదక్ పట్టణానికి బైపాస్ అవసరం కొత్త విషయం కాదు. 15 ఏళ్ల క్రితమే ప్రతిపాదనలు పంపినప్పటికీ.. ఇప్పటివరకు ఆచరణలోకి రాలేదు. 2014లో సర్వే చేసినా.. పనులు ముందుకు జరగలేదు.ప్రస్తుతం గండిమైసమ్మ నుంచి మెదక్ వరకు 765డి నేషనల్ హైవే పూర్తయింది. మెదక్ మీదుగా కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి వరకు పనులు జరుగుతున్నాయి. అయితే సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల శివారు నుంచి కొల్చారం వరకు అటవీప్రాంతం కారణంగా విస్తరణ ఆగిపోయింది. ఈ నేపథ్యంలోనే బైపాస్ నిర్మాణం అవసరమని కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ డీపీఆర్ ద్వారా తేల్చనుంది. మక్తభూపతిపూర్ నుంచి నర్సిఖేడ్ శివారు మీదుగా తీన్ నంబర్ చౌరస్తా వరకు పూర్వం ప్రతిపాదించిన మార్గాన్నే తీసుకుంటారా, లేక కొత్త మార్గాన్ని ఎంచుకుంటారా అన్నది నివేదికలో స్పష్టమవుతుంది.మెదక్ జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత.. రాకపోకలు మరింత పెరిగాయి. సిద్దిపేట, కామారెడ్డి, సంగారెడ్డి, హైదరాబాద్ దిశగా వెళ్లే వాహనాలు అన్నీ ఒకే రహదారిపై నడుస్తుండటంతో రద్దీ తగ్గించడం కష్టంగా మారింది. రాందాస్ చౌరస్తా మీదుగా వాహనాల రద్దీ ఎక్కువ కావడం వల్ల ఎప్పటికప్పుడు సిగ్నల్ ట్రాఫిక్ ఆగిపోతోంది. అత్యవసర సమయంలో రోడ్డు ప్రమాదాలు లేదా వాహనాలు చెడిపోతే ట్రాఫిక్ పూర్తిగా స్తంభిస్తోంది.మెదక్ పట్టణ జనాభా 70 వేలకుపైగా ఉంది. రోజుకు సుమారు 10 వేల వాహనాలు పట్టణంలోనుండి ప్రయాణిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో బైపాస్ రహదారి నిర్మాణం అత్యవసరమని ప్రజలు భావిస్తున్నారు. బై పాస్ రోడ్డు త్వరగా పూర్తి అయితే.. స్థానికులకు ఊరట లభించడంతో పాటు వాణిజ్య, రవాణా రంగాలకు ఊతమివ్వనుంది.

# లేని రోగం ఉందని తప్పులు నివేదిక ..ఆస్పత్రిపై కేసు

హైదరాబాద్ సెప్టెంబర్ 19, ఇటీవలి కాలంలో ప్రైవేట్ ఆసుపత్రులపై ప్రజల్లో భయం పెరుగుతోంది. కర్ఖానాలోని సౌమ్య ఆసుపత్రి వైద్యులు ఒక మహిళకు రొమ్ము క్యాన్సర్ లేనప్పటికీ తప్పుడు నివేదిక ఇచ్చిన ఘటన చర్చనీయాంశమైంది. ల్యాబ్ రిపోర్టులు, డయాగ్నస్టిక్ ఫలితాలను తారుమారు చేసి రోగులను మోసం చేస్తున్నట్టు ఆరోపణలు రావడం కొత్త కాదు. ప్రతి జిల్లా డీఎంహెచ్ఓ తనిఖీలు లేకపోవడం, నియంత్రణ లోపించడం వల్ల ఇలాంటి దుర్వినియోగాలు పెరుగుతున్నాయి. అయితే ల్యాబ్ రిపోర్ట్స్ పై అనుమానం ఉంటే.. రెండో అభిప్రాయం తీసుకోవడం మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు.ఆరోగ్యం కాపాడుకోవడానికే ప్రజలు ఆసుపత్రులను ఆశ్రయిస్తారు. కానీ.. నేటి వాస్తవం మాత్రం భిన్నంగా ఉంది. ఆసుపత్రి తలుపు తట్టాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. ఒకప్పుడు వైద్యుడు అంటే విశ్వాసానికి ప్రతీకగా భావించేవారు. కానీ ఇప్పుడు ఏ డాక్టర్‌ను విశ్వసించాలో.. ఏ ల్యాబ్ నివేదికను నమ్మాలో తెలియని పరిస్థితి నెలకొంది. తాజాగా ఓ ఘటన చోటు చేసుకుంది. హైదరాబాద్ కర్ఖానాలోని సౌమ్య ఆసుపత్రిలో చోటు చేసుకున్న సంఘటన ఈ భయాన్ని మరింత పెంచింది.ఒక మహిళకు రొమ్ము క్యాన్సర్ ఉందని తప్పుడు నివేదిక ఇవ్వడం ద్వారా.. ఆమెను అనవసరంగా చికిత్సలు చేయించుకునేలా మోసం చేసినట్లు వెలుగులోకి వచ్చింది. వాస్తవానికి ఆ మహిళకు అలాంటి వ్యాధి లేకపోయినా.. భయం సృష్టించి డబ్బు లాగేయడం లక్ష్యంగా చేసుకున్నారు. ఈ మోసం బయటపడటంతో ప్రజలలో ఉన్న అనుమానాలు మరింతగా పెరిగాయి.2022లో ఓ మహిళ తన ఎడమ రొమ్ములోని చిన్న ట్యూమర్‌కు శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆ సమయంలో పరీక్షలు, నివేదికలు ఆ గడ్డ క్యాన్సర్ కాదని నిర్ధారించాయి. కేవలం సాధారణ చెక్ అప్స్‌కు మాత్రమే రావాలని వైద్యులు సూచించారు. అయితే.. 2024 సెప్టెంబర్‌లో ఆమె చెకప్‌కు వెళ్లినప్పుడు.. వైద్యులు ఆమె అనుమతి లేకుండా ఎడమ రొమ్ముకు బదులుగా కుడి రొమ్ముపై బయాప్సీ చేశారని ఆరోపించారు.ఈ క్రమంలో.. అక్టోబర్ 3, 2024న జారీ అయిన బయాప్సీ రిపోర్టులో ఆమె వయసు 54 ఏళ్ల స్థానంలో 74 ఏళ్లుగా తప్పుగా నమోదు చేశారు. అక్టోబర్ 10న వచ్చిన మరో రిపోర్టులో ఆమెకు గతంలో క్యాన్సర్ చరిత్ర ఉందని తప్పుడు సమాచారం ఇచ్చారు. దీనిపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేయగా.. వైద్యులు పెన్‌తో ఆ తప్పును సరిచేశారు. వైద్యులు ఇచ్చిన తప్పుడు నివేదికలను నమ్మి.. ఆమె వెంటనే శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆ తర్వాత ఆమెకు అనుమానం రావడంతో.. బయాప్సీ స్లైడ్లు, టిష్యూ బ్లాక్‌ను స్వతంత్రంగా పరీక్ష చేయించారు. ఎయిమ్స్ బిబినగర్‌కు చెందిన డా. మహేంద్ర పరగే ఇచ్చిన నివేదికలో బయాప్సీ స్లైడ్, టిష్యూ బ్లాక్ మధ్య పొంతన లేదని.. అవి మార్చబడ్డాయని స్పష్టమైంది.ఆసుపత్రి సిబ్బంది ల్యాబ్ రిపోర్ట్‌లను తారుమారు చేసి.. తప్పుడు క్యాన్సర్ నిర్ధారణతో శస్త్రచికిత్స చేశారని ఆమె ఆరోపించారు. దీనివల్ల రూ.1,00,000 ఖర్చు చేశానని.. అంతే కాకుండా.. శారీరక, మానసిక, ఆర్థిక నష్టాలను చవిచూశారని పోలీసులు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా.. పోలీసులు ఆసుపత్రి వైద్యులపై భారతీయ న్యాయ సంహిత లోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు.ఇలాంటి ఘటనలు కొత్తవేమి కావు. అనేక ప్రైవేట్ ఆసుపత్రుల్లో డయాగ్నస్టిక్ రిపోర్టులు తారుమారు చేయడం, అవసరం లేని పరీక్షలు చేయించడం, రోగులను భయపెట్టడం వంటి చర్యలు సాధారణమైపోయాయి. ల్యాబ్‌లు, ఫార్మసీలు, ఆసుపత్రులు కలిసి ఒక మాఫియాగా మారి ప్రజల జేబులు ఖాళీ చేస్తున్నాయి. రోగి ఆరోగ్యం కన్నా వసూళ్లే ముఖ్యమని అనిపించే విధంగా ప్రవర్తిస్తున్నారు.ఈ పరిస్థితి సినీ సన్నివేశాలను గుర్తు చేస్తోంది. చిరంజీవి నటించిన ఠాగూర్ చిత్రంలో ఒక వ్యక్తి మరణించిన తర్వాత కూడా ఆసుపత్రి డాక్టర్స్ అతనికి చికిత్స చేసినట్లు నటించి, చివరికి చనిపోయాడని ప్రకటించి డబ్బు వసూలు చేసే సన్నివేశం ఉంది. ఆ సీన్ అప్పట్లో అతిశయోక్తిగా అనిపించినా.. ఇప్పుడు అది నిత్యజీవితంలో నిజమవుతోందనే అనిపిస్తోంది.ప్రతి జిల్లా పరిధిలో ఆసుపత్రుల తనిఖీలు జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. హైదరాబాద్ జిల్లాలో 15 క్లస్టర్లు ఉన్నప్పటికీ.. పర్యవేక్షణ సరిగ్గా జరగకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయి. వైద్యులు క్రమం తప్పకుండా తనిఖీలు చేయాల్సిన అవసరం ఉంది. కానీ నిర్లక్ష్యం కారణంగా ఈ రకమైన మోసాలు ఆగడం లేదు.నిపుణులు చెబుతున్నట్లుగా.. ప్రైవేట్ ఆసుపత్రులు, ఫార్మసీలు, ల్యాబ్‌లపై ప్రత్యేక పర్యవేక్షణ సంస్థ ఏర్పాటు చేయకపోతే ఈ మాఫియాను ఆపడం అసాధ్యం. అక్రమ ల్యాబ్‌లు, నకిలీ రిపోర్టులు, ఫార్మసీ కాంట్రాక్టర్లను అరికట్టడానికి ప్రభుత్వం కొత్త బృందాలను ఏర్పాటు చేసి, తప్పు చేసిన వారికి కఠిన శిక్షలు విధించాలి.ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. మీరు పరీక్షలు చేయించుకున్న తర్వాత వాటిపై మీకు ఏదైనా అనుమానం వస్తే.. రెండవ అభిప్రాయానికి వెళ్లడం ఎంతైన సురక్షితం. దీనికి ఒక ఉదాహరణ.. హైదరాబాద్‌లో ఓ తండ్రి తన కుమార్తె కంటి పరీక్ష కోసం మొదట ఒక ఆసుపత్రికి వెళ్లాడు. అక్కడ రిపోర్ట్స్ పై అనుమానం రావడంతో మరో ఆసుపత్రికి వెళ్లాడు.. అక్కడ నుంచి మరో ఆసుపత్రికి ఇలా మొత్తం మూడు ఆసుపత్రులకు వెళ్లగా.. మూడు రిపోర్ట్‌లు కూడా వేర్వేరుగా రావడం విశేషం.వ్యవస్థలో ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది ఈ ఘటన. ఇలా ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేస్తున్న వారిని కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. ఆసుపత్రులపై ప్రజల విశ్వాసం దెబ్బతింటే.. అది సమాజానికే ప్రమాదం. నిజాయితీగా సేవలు అందించే వైద్యులు ఉన్నప్పటికీ.. కొంతమంది దురాశతో మొత్తం వ్యవస్థను ప్రశ్నార్థకం చేస్తున్నారు. ఆసుపత్రులు వాణిజ్య కేంద్రాలుగా మారకూడదు. ప్రభుత్వం పర్యవేక్షణ కఠినతరం చేయాల్సిన అవసరం ఉంది.

# సిటీలో మరో స్కైవాక్...

హైదరాబాద్ సెప్టెంబర్ 19, హైదరాబాద్ నగరంలో పాదచారుల భద్రత, రవాణా సౌలభ్యం కోసం మరిన్ని స్కైవాక్‌లను నిర్మించడానికి హెచ్ఎండీఏ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇప్పటికే ఉప్పల్‌లో స్కైవాక్ అందుబాటులోకి రాగా.. మెహిదీపట్నం స్కైవాక్ త్వరలోనే ప్రారంభం కానుంది. ఇదే స్ఫూర్తితో కూకట్‌పల్లి జేఎన్‌టీయూ జంక్షన్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసరాల్లోనూ కొత్త ప్రాజెక్టులకు హెచ్ఎండీఏ శ్రీకారం చుట్టబోతోంది.హైదరాబాద్ నగరంలో తొలిసారిగా ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ఉప్పల్ రింగ్‌రోడ్ వద్ద అత్యాధునిక స్కైవాక్‌ను నిర్మించారు. 660 మీటర్ల పొడవుతో, రూ.25 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన ఈ స్కైవాక్ పాదచారులకు రోడ్డు దాటడానికి మాత్రమే కాకుండా, సాయంత్రం వేళల్లో ప్రజల సందర్శనా కేంద్రంగా కూడా మారింది. ఉప్పల్ స్కైవాక్ సక్సెస్ కావటంతో.. హెచ్ఎండీఏ మెహిదీపట్నంలో 380 మీటర్ల పొడవైన స్కైవాక్‌ను రూ.34.86 కోట్ల వ్యయంతో నిర్మిస్తోంది. డిఫెన్స్ భూముల సమస్యల కారణంగా ఈ ప్రాజెక్ట్ కొంత ఆలస్యమైనప్పటికీ.. దాని నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చింది. మెహిదీపట్నంలో రోజూ లక్షలాది మంది ప్రయాణికులు, వాహనదారులు, పాదచారులు రద్దీగా ఉంటారు. ఈ స్కైవాక్ అందుబాటులోకి వస్తే పాదచారుల ఇబ్బందులు తొలగి, వారికి సురక్షితమైన ప్రయాణం సాధ్యమవుతుంది.నగరంలో అత్యంత రద్దీగా ఉండే కూకట్‌పల్లి జేఎన్‌టీయూ జంక్షన్ వద్ద పాదచారుల ఇబ్బందులను గమనించిన హెచ్ఎండీఏ.. ఇక్కడ కూడా స్కైవాక్‌ను నిర్మించాలని నిర్ణయించింది. ఈ కొత్త స్కైవాక్ జేఎన్‌టీయూ మెట్రో స్టేషన్ నుంచి లులు మాల్ వరకు సుమారు 600 మీటర్ల పొడవుతో నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను పీపీపీ పద్ధతిలో చేపట్టాలా లేక నేరుగా హెచ్ఎండీఏ ద్వారానే నిర్మించాలా అనే విషయాలపై అధికారులు ప్రస్తుతం అధ్యయనం చేస్తున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ను సిద్ధం చేసి, నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు.హైదరాబాద్‌లో ఉన్న మరో కీలకమైన రవాణా కేంద్రం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్.

# కర్నూలులో గోల్డ్ మైన్

## ఆ గ్రామాలు.. బంగారం

కర్నూలు సెప్టెంబర్ 19, దేశంలోనే మొట్టమొదటి అతిపెద్ద ప్రైవేట్ బంగారు గని ఆంధ్రప్రదేశ్‌లోనే త్వరలో అందుబాటులోకి రానున్నాయి. త్వరలోనే ఉత్పత్తి ప్రారంభించనున్నట్లు ఆ బంగారు గనిని నిర్వహిస్తున్న సంస్థ వెల్లడించింది. మొదట తక్కువ స్థాయిలో ఉత్పత్తిని ప్రారంభించి.. ఆ తర్వాత దాన్ని భారీగా పెంచనున్నట్లు సదరు సంస్థ తెలిపింది. ఈ బంగారు గని పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే.. దేశ బంగారం అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడటం కాస్త తగ్గుతుందని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.బంగారం అంటే భారత్‌లో కేవలం ఒంటిపై వేసుకునే ఆభరణాలుగా మాత్రమే కాకుండా.. అదో ఆస్తిగా కూడా భావిస్తారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో బంగారానికి అత్యంత ప్రాధాన్యత కూడా ఉంటుంది. అందుకే భారతీయులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తారు. వాటిని అవసరమైన సమయాల్లో తాకట్టు పెట్టి.. డబ్బును తీసుకుంటారు. అయితే ప్రపంచంలోని అన్ని దేశాల కన్నా ఎక్కువగా బంగారాన్ని భారత్ వినియోగిస్తున్నా.. ఉత్పత్తిలో మాత్రం చాలా వెనకబడి ఉంది. ఇక మన దేశం.. విదేశాల నుంచి చమురు తర్వాత అత్యంత ఎక్కువగా దిగుమతి చేసుకునేది బంగారమే కావడం గమనార్హం. అయితే తాజాగా భారత్‌లోనే తొలి అతిపెద్ద ప్రైవేట్ బంగారు గని నుంచి బంగారాన్ని వెలికితీయనున్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలోని జొన్నగిరి, ఎర్రగుడి, పగిదిరాయి గ్రామాల్లో ఉన్న ఈ బంగారు గని నుంచి బంగారాన్ని వెలికితీసే ప్రాజెక్టును డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ (డీజీఎంఎల్) నిర్వహిస్తోంది. ఈ సంస్థ త్వరలోనే ఆ ప్రాంతంలో బంగారం ఉత్పత్తిని ప్రారంభించనుంది. ఈ గని దేశం బంగారు ఉత్పత్తిని గణనీయంగా పెంచనుందని నిపుణులు చెబుతున్నారు.ప్రస్తుతం ఏటా భారత్ సుమారు వెయ్యి టన్నుల బంగారాన్ని ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. చమురు తర్వాత బంగారం దేశంలో అత్యధికంగా దిగుమతి అయ్యే వస్తువు కావడం విశేషం. ప్రస్తుతం భారత్ మొత్తం బంగారు ఉత్పత్తి కేవలం 1.5 టన్నులు మాత్రమే కావడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే జొన్నగిరి బంగారు గని పూర్తిస్థాయిలో ఉత్పత్తిని ప్రారంభించడం భారత్‌కు బంగారం విషయంలో ఒక కీలక ముందడుగుగా మారుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.ఇక ఈ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్న జియోమైసోర్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్‌లో డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థకు వాటా ఉంది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన పర్యావరణ అనుమతులు ఇప్పటికే లభించాయని.. రాష్ట్ర అనుమతులు కూడా కోరుతున్నట్లు డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ ఎండీ హనుమ ప్రసాద్ గురువారం వెల్లడించారు. ఇక ఈ గనిని ప్రారంభించిన తర్వాత తొలి దశలో.. ఏటా సుమారు 750 కిలోల బంగారాన్ని ఉత్పత్తి చేయనున్నట్లు అంచనా వేస్తున్నారు. ఆ తర్వాత రానున్న 2, 3 ఏళ్లలో ఈ బంగారం ఉత్పత్తిని ఏటా వెయ్యి కిలోలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సంస్థ ఎండీ హనుమ ప్రసాద్ వెల్లడించారు.కర్నూలు జిల్లాలో ఉన్న ఈ గోల్డ్ మైన్ నుంచి ఉత్పత్తి ప్రారంభం అయిన తర్వాత.. భారత దేశీయ బంగారు ఉత్పత్తి దాదాపు ఒక టన్ను మేర పెరుగుతుందని హనుమ ప్రసాద్ వివరించారు. ఈ ప్రాజెక్ట్ దేశ బంగారు పరిశ్రమలో ఒక నూతన అధ్యాయాన్ని లిఖిస్తుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇక ఈ ప్రాజెక్టును నిర్వహిస్తున్న డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థకు కిర్గిస్తాన్, ఫిన్లాండ్, టాంజానియా వంటి దేశాల్లో కూడా మైనింగ్ ప్రాజెక్టులను కలిగి ఉంది.

# ఎట్టకేలకు మౌనం వీడిన ధర్మాన



శ్రీకాకుళం, సెప్టెంబర్ 19, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు మౌనం వీడారు. కూటమి ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. తద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్ అయినట్లు సంకేతాలు పంపించారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ధర్మాన ప్రసాదరావు పెద్దగా కనిపించలేదు. పార్టీ కార్యక్రమాలకు సైతం హాజరు కావడం లేదు. దీంతో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ లో ఉన్నారా? లేదా? అన్న అనుమానం కూడా కలిగింది. ఒకానొక దశలో ఆయన తన కుమారుడి రాజకీయ భవిష్యత్తు కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతారని కూడా ప్రచారం నడిచింది. ముఖ్యంగా జనసేనలో చేరుతారని టాక్ నడిచింది. కానీ 15 నెలలు అవుతున్న ఆయన రాజకీయ నిర్ణయంలో ఎటువంటి సంచలనాలు నమోదు కాలేదు. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వచ్చారు ధర్మాన ప్రసాదరావు. ఈ తరుణంలో ఆయన మౌనం వీడారు. కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేశారు. దీంతో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతారని స్పష్టమైంది.ఉమ్మడి ఏపీ లోనే సీనియర్ మోస్ట్ లీడర్ ధర్మాన ప్రసాదరావు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం సేవలందించారు. యువజన కాంగ్రెస్ ద్వారా ఎంట్రీ ఇచ్చారు. తొలుత సర్పంచ్ గా, తరువాత ఎంపీపీగా, అటు తరువాత ఎమ్మెల్యేగా గెలిచి సుదీర్ఘకాలం మంత్రిగా కూడా వ్యవహరించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆయన ప్రధాన అనుచరుడిగా వ్యవహరించారు. 2004 నుంచి 2014 వరకు సుదీర్ఘకాలం మంత్రిగా ఉండేవారు. తండ్రి అకాల మరణంతో కాంగ్రెస్ పార్టీని వీడారు జగన్ మోహన్ రెడ్డి. ఆ సమయంలో జగన్ వైఖరిని వ్యతిరేకించారు ధర్మాన ప్రసాదరావు. ఒకానొక సమయంలో జగన్మోహన్ రెడ్డి పై తీవ్ర వ్యాఖ్యలు కూడా చేశారు. కానీ 2014లో రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంది. దీంతో జగన్మోహన్ రెడ్డి గత్యంతరం లేని స్థితిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.2014 ఎన్నికల కు ముందు వైసీపీలోచేరారు ధర్మాన ప్రసాదరావు. అప్పటికే ఆయన సోదరుడు కృష్ణదాస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్ రోల్ ప్లే చేస్తూ వచ్చారు. అప్పటివరకు జగన్ వైఖరిని వ్యతిరేకించిన ధర్మాన ప్రసాదరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. ఆ ప్రభావం 2014 ఎన్నికల్లో పడింది. ధర్మాన సోదరులు ఇద్దరూ ఓడిపోయారు. అయితే ధర్మాన తన శక్తి యుక్తులను ఉపయోగించి 2019లో శ్రీకాకుళం జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేశారు. వైసీపీ అధికారంలోకి రావడంతో మంత్రి పదవి ఖాయమని అంచనా వేసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం ధర్మాన ప్రసాదరావు సోదరుడు కృష్ణ దాస్ కు మంత్రి పదవి ఇచ్చారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ధర్మాన ప్రసాదరావు పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండిపోయారు. విస్తరణలో చోటిచ్చేసరికి మళ్ళీ యాక్టివ్ అయ్యారు ధర్మాన ప్రసాదరావు.2024 ఎన్నికల్లో తన రాజకీయ జీవితంలో ఎదురుకాని ఓటమి ధర్మాన ప్రసాదరావుకు ఎదురయ్యింది. టిడిపి అభ్యర్థిగా ఓ సామాన్య సర్పంచ్ బరిలో దిగగా.. 52 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు ధర్మాన ప్రసాదరావు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగితే తనకు భవిష్యత్తు ఉండదని భావించారు. తన కుమారుడికి రాజకీయ భవిష్యత్తు ఉండాలంటే జనసేనలో చేరడం ఉత్తమం అని భావించారు. ఒకానొక దశలో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరుతారని.. రాజ్యసభ పదవి ఆఫర్ వచ్చిందని ప్రచారం నడిచింది. అయితే కూటమి పార్టీల నుంచి సానుకూలత లేకపోవడంతో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగేందుకు దాదాపు సిద్ధపడినట్లు ప్రచారం సాగుతోంది. తాజాగా కూటమి ప్రభుత్వంపై ధర్మాన విమర్శలు చూస్తుంటే ఆయన వైసీపీలో యాక్టివ్ అయినట్టు కనిపిస్తోంది. మరి చూడాలి ధర్మాన వ్యవహార శైలి ముమ్ముందు ఎలా ఉండబోతుందో..

# రాజకీయాలకు దూరంగా వల్లభనేని

విజయవాడ సెప్టెంబర్ 19, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ హైదరాబాద్ లోనే ఉంటున్నారు. రాజకీయాలపై పెద్దగా ఆసక్తి చూపడం లేదని చెబుతున్నారు. ఆయన జైలు నుంచి విడుదలయి దాదాపు రెండు నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకూ గన్నవరం నియోజకవర్గంలో పర్యటించకపోవడం వెనక కారణమదేనని అంటున్నారు. వల్లభనేని వంశీ కుటుంబ సభ్యులు కూడా రాజకీయాలు మానుకుని, వ్యాపారాలు చూసుకోవాలని సూచిస్తున్నట్లు తెలిసింది. రాజకీయాల వల్ల ఆరోగ్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తుందని, దానికంటే వ్యాపారాలు చేసుకోవడమే బెటరన్న అభిప్రాయంలో వల్లభనేని వంశీ కుటుంబ సభ్యులు ఉన్నారు. దీంతో ఆయన కూడా



పునరాలోచనలో పడినట్లు చెబుతున్నారు. వల్లభనేని వంశీ విజయవాడ జిల్లా జైలు నుంచి విడుదల అయి రెండు నెలలు పైనే అవుతుంది. అన్ని కేసుల్లో బెయిల్ రావడంతో జైలు నుంచి ఆయన విడుదలయ్యారు. వల్లభనేని వంశీపై పదకొండు కేసులు నమోదు కావడంతో దాదాపు 137 రోజుల పాటు విజయవాడ జిల్లా జైలులోనే ఉన్నారు. కొన్ని కేసుల్లో ముందస్తు బెయిల్, మరికొన్నికేసుల్లో షరతులతో కూడిన బెయిల్ లభించింది. పోలీస్ స్టేషన్లలో సంతకాలు చేయాలన్న షరతులను ఆయన పాటిస్తున్నారు. అంతే తప్ప రాజకీయాల జోలికి మాత్రం గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పోవడం లేదు. అదే సమయంలో జైలు నుంచి వచ్చిన తర్వాత వైసీపీ అధినేత వైఎస్ జగన్ ను కలసిన తర్వాత మళ్లీ కనిపించకుండా పోయారు. . కానీ గన్నవరం నియోజకవర్గానికి త్వరలో వల్లభనేని వంశీ వస్తారని నియోజకవర్గంలోని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ముఖ్య కార్యకర్తలతోవల్లభనేని వంశీ టచ్ లో ఉన్నారని, ఫోన్ లో మాట్లాడుతున్నారని, ఆరోగ్యం కుదుటపడిన తర్వాత వస్తారని అంటున్నారు. జైల్లో ఉన్న సమయంలో ఊపిరి తిత్తులకు సంబంధించిన వ్యాధి రావడంతో ఆయన ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడుతున్నారని, ఆరోగ్యం పడిన తర్వాత తిరిగి గన్నవరం నియోజకవర్గానికి వల్లభనేని వంశీ వస్తారని అంటున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ లో ఉన్న వల్లభనేని వంశీ ఆరోగ్య పరీక్షలు తరచూచేయించుకుంటున్నారని అంటున్నారు. మొత్తం మీద వంశీ రాజకీయాలను వదిలేస్తారన్న ప్రచారం మాత్రం సోషల్ మీడియాలో జోరుగా జరుగుతుంది. ఇందులో నిజమెంత? అన్నది తెలియాలంటే ఆయన మాత్రమే క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

# అపార్ట్మెంట్ వాసులకు తెల్లవార్లు నిద్ర లేకుండా చేసిన అగంతకుడు


విజయవాడ,విజయవాడ రూరల్ జక్కంపూడి గ్రామ సమీపంలోని కేఎన్ అపార్ట్ మెంట్ లో ఒక ఆగంతకుడు అర్ధరాత్రి చొరబడ్డాడు. చెడ్డి వేసుకొని అనుమానాస్పదంగా దొంగతనానికి రావటం తో అపార్ట్మెంట్ వాసులు బెంబేలు ఎత్తారు. అగంతకుడిని పట్టుకొని టూ టౌన్ పోలీసులకు అప్పగించారు. శుక్రవారం తెల్లవారి స్టేషన్ కు వెళ్ళి చూస్తే సదరు వ్యక్తి మాయం అయ్యాడు. దాంతో అపార్ట్మెంట్ వాసులు కంగుతున్నారు. ,అర్ధరాత్రి పోలీసులకు అగంతుకుడిని అప్పగించే సమయంలో ఆగంతకుడు వారిని బెదిరించాడు.దీంతో మళ్లీ తమ అపార్ట్మెంట్ వద్దకు వచ్చి దాడి చేస్తాడేమో అని భావించి అపార్ట్మెంట్ వాసులు కంగారుపడ్డారు. తిరిగి స్టేషన్ నుండి జక్కంపూడి వస్తున్న క్రమంలో అర్ధరాత్రి అపార్ట్మెంట్లో చోరీకి వచ్చిన అగంతకుడు తారసపడ్డాడు. వెంటనే అతనిని బంధించి టూ టౌన్ పోలీస్ స్టేషన్ను పోలీసులు పట్టించుకోకపోవడంతో సిపి ఆఫీస్ వద్దకు అపార్ట్మెంట్ వాసులు తీసుకుపోయారు. . అక్కడినుండి టూ టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించి టూ టౌన్ కొత్తపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఘటనలను లైట్ గా తీసుకున్న టూ టౌన్ కొత్తపేట పోలీసులపై బాధితులు , ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# చిక్కడు..దొరకడు.. శ్రీనివాసుడు

తిరుపతి, సెప్టెంబర్ 19, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జనసేన పోటీ చేసి గెలిచిన ఏకైక అసెంబ్లీ సీటు తిరుపతి. ఆరణి శ్రీనివాసులు ఇక్కడి నుంచి ఎమ్మెల్యే అయ్యారు. ఉమ్మడి జిల్లాలో పోటీ చేసింది ఒకే సీటు అయినా?ఎన్నికల టైంలో? ఆ గెలుపు సౌండ్ మాత్రం రాయలసీమ మొత్తంలో ప్రతిధ్వనించింది. చివరి నిమిషంలో సీటు దక్కినా? 60వేలకు పైగా భారీ మెజారిటీతో ఆరణి విజయం సొంతం చేసుకోవడం గురించి అప్పట్లో బాగా మాట్లాడుకున్నారు. ఎన్నికలకు ముందు వరకు వైసీపీ ఎమ్మెల్యే గా ఉన్న శ్రీనివాస్‌కు సీటు ఇవ్వడాన్ని తిరుపతి టిడిపి, జనసేన నేతలు తీవ్రంగా వ్యతిరేకించినా.. పవన్ కళ్యాణ్ మాత్రం ఆయనవైపే మొగ్గారు. సరే? పెద్దోళ్ళు నిర్ణయం తీసుకున్నారు, ఇక చేసేదేముందనుకుంటూ? అంతా కలిసి పని చేయడంతో భారీ మెజార్టీ సాధ్యమైందన్నది స్థానికంగా ఉన్న అభిప్రాయం. ఇక గెలిచాక? చాలామంది ఎమ్మెల్యేల్లాగే? ఆరణి కుటుంబ సభ్యులు కూడా సీన్‌లోకి ఎంటరైపోయారు. ఆగడాలు శృతిమించుతున్నాయన్న ఫిర్యాదులు వెల్లువెత్తడంతో?. డైరెక్ట్‌గా పవన్‌కళ్యాణ్ జోక్యం చేసుకుని ఎమ్మెల్యేకి క్లాస్ పీకినట్టు చెప్పుకున్నారు. అది నిజమేనా అన్నట్టు కొన్నాళ్ళుగా?. ఆరోపణల పరంపర తగ్గిపోయింది. ఆరణి కూడా తిరుపతి నగర అభివృద్ధి మీదే దృష్టి పెట్టారన్న మాటలు వినిపిస్తున్నాయి. అంతవరకు బాగానే ఉందని అనుకుంటున్నా?. ఈ మధ్యకాలంలో మాత్రం ఆయన వ్యవహారం గురించి కూటమి నేతల్లో కొత్త చర్చ జరుగుతోందట. ఎమ్మెల్యే కేవలం శంకుస్థాపనలు, సమస్యల పరిష్కారం అంటూ తిరుగుతున్నారు తప్ప? రాజకీయంగా ఏ మాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదని, అది వైసీపీకి అలుసుగా మారుతోందని మాట్లాడుకుంటున్నట్టు తెలిసిందఎమ్మెల్యేకి ఇప్పటికీ సొంత పార్టీలోని కొందరితో పాటు? టీడీపీ నాయకులతో కూడా గ్యాప్ ఉన్నట్టు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అయినాసరే? ఆ గ్యాప్‌ని తగ్గించుకునేందుకు ఆరణి వైపు నుంచి చొరవలేదని కూటమి నాయకులు అసహనంగా ఉన్నారట. పైగా? నియోజకవర్గంలో మారుతున్న తాజా రాజకీయ పరిస్థితుల్లో ఆయన మౌనం ఎందుకంటూ కూటమి కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నట్టు తెలుస్తోంది. ఓవైపు తిరుపతి వైసీపీ లీడర్స్ చెలరేగుతున్నా? ఇక్కడ ఆరణి శ్రీనివాస్ వైపు నుంచి మాత్రం నో రియాక్షన్ అంటూ స్థానిక నాయకులు కొందరు జనసేన అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్టు సమాచారం. ముఖ్యంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను, టీడీపీని టార్గెట్ చేసుకుంటూ టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేస్తున్న విమర్శలకు ఆశించిన స్థాయిలో కాదు కదా? అసలు ఎదుర్కొనే కనీస ప్రయత్నం కూడా ఎమ్మెల్యే వైపు నుంచి జరగడం లేదని రగిలిపోతున్నారట జనసైనికులు. భూమన కరుణాకర్ రెడ్డి గోశాల సహా?. తిరుమల టార్గెట్‌గా పలు వివాదాలను తెరపై తెస్తూ? రోజుకో ప్రెస్ మీట్‌తో ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని, మొత్తం ప్రభుత్వాన్నే ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తుంటే? స్థానిక ఎమ్మెల్యేగా ఉంటూ? ఆరణి శ్రీనివాస్ ఎందుకు కౌంటర్ చేయలేకపోతున్నారని సోషల్ మీడియా వేదికగా ఓ రేంజ్ లో ఆడేసుకుంటున్నారట జనసేన కార్యకర్తలు. నగర అభివృద్ధి అంటూ ఎమ్మెల్యే తిరగడం వందకు వంద శాతం కరెక్టేగానీ?అదే సమయంలో ప్రత్యర్థులు ప్రభుత్వాన్ని డ్యామేజ్ చేస్తుంటే? చూస్తూ ఊరుకోవడం కూడా కరెక్ట్‌కాదు కదా అన్న మాటలు వినిపిస్తున్నాయి కూటమి నాయకుల నుంచి. తాజాగా భూమన ఓ విగ్రహ వివాదాన్ని తెరపైకి తెచ్చి సనాతన ధర్మ యోధుడు పవన్ కళ్యాణ్ ఎక్కడ అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు? అదే స్థాయిలో ప్రభుత్వాన్ని, సీఎం చంద్రబాబును టార్గెట్ చేశారాయన. అది రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్..ప్రతిపక్షం తప్పుడు ప్రచారం చేస్తోందనిఖండించాల్సిన ఎమ్మెల్యే.. ఆ బాధ్యత ఎందుకు తీసుకోలేదని ప్రశ్నిస్తున్నారట జనసైనికులు. స్థానిక టిడిపి నేతలు కొందరు భూమన తీరును ఖండించారు తప్ప ఎమ్మెల్యే మాత్రం? నాకేం తెలియదు అన్నట్టు ఉండటంపై జనసేన పెద్దలు కూడా అసహనంగా ఉన్నట్టు తెలుస్తోంది. రాయలసీమలో గెలిచిన ఏకైక బలిజ సామాజి వర్గానికి చెందిన ఎమ్మెల్యే ఆరణి. సటైర్స్ వేస్తున్నారు కూటమి నాయకులు. తాను తిరుమలకు కూడా ఎమ్మెల్యేని అన్న సంగతిని ఆయన మర్చిపోయారా? లేక వైసీపీలో ఉన్నప్పటి పాత పరిచయాలు గుర్తుకువచ్చి ఇప్పుడు నోరు పెగలడం లేదా అంటూ ఘాటుగా రియాక్ట్ అవుతున్నారు తిరుపతి జనసైనికులు. ఇదే సమయంలో మరో వాదనా వినిపిస్తోంది. మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పనీపాటా లేకుండా రోజుకొక ప్రెస్ మీట్ పెట్టి తిరుమల కొండ లక్ష్యంగా ఏదో ఒక అసత్య ప్రచారం చేస్తుంటారని, ఆయన చేసే టైంపాస్ పాలిటిక్స్‌కు ప్రతిరోజు నేను రియాక్ట్ అవ్వాల్సిన అవసరం లేదన్న అభిప్రాయంతో ఆరణి ఉన్నారంటూ వెనకేసుకొస్తున్నారు ఆయన సన్నిహితులు. కానీ? ప్రతిదానికీ రియాక్ట్ అవకున్నా? తీవ్ర స్థాయి ఆరోపణలు వచ్చి, పార్టీకి, ప్రభుత్వానికి పెద్ద డ్యామేజ్ జరుగుతున్నప్పుడు, మత పరంగా సున్నితమైన వ్యవహారాల్లో కూడా జోక్యం చేసుకోకుంటే? ఇక ఎమ్మెల్యే ఉండి కూడా ఏం లాభం అన్నది తిరుపతి కూటమి నేతల క్వశ్చన్.

# జగన్ డ్యామేజీ...టీడీపీకి మైలేజీ

విజయవాడ, సెప్టెంబర్ 19, వైసీపీ అధినేత జగన్ మౌనంగా ఉండటం మంచిదేమో.. ఎందుకంటే ఏ సమస్యపై స్పందించినా వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దానిపై స్పందిస్తున్నారు. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీ విపక్ష పార్టీలు చేసే విమర్శలు పెద్దగా కేర్ చేయదు. గతంలో చంద్రబాబు, జగన్ లు ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలోనూ అదే చేసేవారు. విపక్ష విమర్శలను లెక్కపెట్టేవారు కాదు. అది విపక్షానికి ప్లస్ గా మారేది. అధికారంలో ఉన్న పార్టీకి మైనస్ అయ్యేది. కానీ ప్రస్తుతం చంద్రబాబు నాయుడు విపక్ష వైసీపీ లేవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు తగిన నిర్ణయం తీసుకోవడమే కాకుండా వెనువెంటనే ఆదేశాలు జారీ చేస్తుండటంతో



వైసీపీకి రావాల్సిన మైలేజీ రాకుండా పోతుంది. ఉదాహరణకు పొగాకు రైతులకు గిట్టుబాటు ధర లేదంటూ జగన్ విమర్శించి గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లారు. వెంటనే కేంద్రమంత్రిని పిలిపించి పొగాకు బోర్డు తో మాట్లాడి ధరను కొంత పెంచేలా చేశారు. ఇక చిత్తూరు మామిడి విషయంలోనూ అదే జరిగింది. అలాగే పొగాకుకు తగిన గిట్టుబాటు ధరలేదని పొదిలికి జగన్ వెళితే పొగాకుకు కూడా అప్పటి వరకూ వస్తున్న దానికంటే కొంత మొత్తాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. మామిడిపండ్ల రైతులను పరామర్శించడానికి బంగారుపాళ్యం జగన్ వెళ్లడానికి ముందే ధరలు పెంచేశారు చంద్రబాబు. ఇలా అన్ని రకాలుగా రైతుల విషయంలో జగన్ అక్కడకు వెళ్లి పరామర్శ కు దిగక ముందే చంద్రబాబు చర్యలు తీసుకుంటుండటంతో భారీగా రావాల్సిన మైలేజీ రాకుండా పోతుంది. వెనువెంటనే యూరియా తగ్గించి వాడితే బస్తాకు తమ ప్రభుత్వం ఎనిమిది వందల రూపాయలు ఇస్తామని ప్రకటించి చంద్రబాబు నాయుడు వైసీపీని డిఫెన్స్ లో నెట్టేశారు. ఇక దీంతో వైసీపీ ప్రభుత్వ మెడికల్ కళాశాలలవైపునకు మళ్లింది. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేటు పరం చేయవద్దని ఆందోళనలకు దిగాలని వైసీపీ నిర్ణయించింది. అయితే సామాన్య ప్రజలకు ఈ అంశంతో నేరుగా కనెక్షన్ లేకపోవడంతో తాము పీపీపీ పద్ధతిలోనే వెళుతున్నామని చంద్రబాబు ప్రకటించారు. ఇలా వైసీపీ అధినేత జగన్ ఏ అంశాన్ని భుజానకెత్తుకున్నా ఆలోపే రివర్స్ లో చంద్రబాబు తనకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో వైసీపీకి రావాల్సిన మైలేజీ రావడం లేదన్న చర్చ వైసీపీలో ఎక్కువగా జరుగుతుంది.

# అటెండన్స్ పై స్పీకర్ సీరియస్

విజయవాడ, సెప్టెంబర్ 19, ఎమ్మెల్యేల అటెండెన్స్ మీద సాక్షాత్తు అసెంబ్లీ స్పీకరే ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి రావడానికి మీకొచ్చిన ఇబ్బంది ఏంటని డైరెక్ట్‌గానే ప్రశ్నిస్తున్నారు స్పీకర్. జనం మిమ్మల్ని ఎన్నుకుంది, మీకు జీతాలిస్తోంది కూడా సభకు వచ్చి సమస్యల మీద మాట్లాడమనేకదా అన్నది ఆయన క్వశ్చన్. అంతే కాకుండా అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు జీతాలు ఎందుకని అంటున్నారాయన?.తిరుపతిలో జరిగిన పార్లమెంట్ మహిళా సాధికారత సమావేశంలోను, ఎన్టీఆర్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమలోనూ అవే వ్యాఖ్యల్ని రిపీట్ చేశారాయన. ఇప్పటికే వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావడం మనేశారు. జగన్‌కు ప్రధాన ప్రతిపక్ష నాయకుడి హోదా ఇస్తేనే.. గేటుదాటి లోపలికి వస్తామన్నది వైసీపీ వెర్షన్. దీంతో స్పీకర్ ఎవర్ని ఉద్దేశించి పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారన్న గుసగుసలు స్టార్ట్ అయ్యాయి. ఆయన కేవలం వైసీపీ ఎమ్మెల్యేలను దృష్టిలో పెట్టుకునే అలా మాట్లాడుతున్నారా? లేక సొంత కూటమిలోని శాసనసభ్యులను కూడా కలిపి చురకలంటిస్తున్నారా అన్న చర్చలు నడుస్తున్నాయి ఏపీ పొలిటికల్ సర్కిల్స్‌లో. కేవలం వైసీపీ విషయంలోనే అయితే? దాని గురించి ఇప్పటికే రకరకాల విమర్శలు వచ్చాయి, వస్తున్నాయి. కనీసం ఒక్కసారి కూడా అటెండ్ అవకుంటే అసెంబ్లీ రూల్స్ ప్రకారం నిర్ణయాలు ఉంటాయి, అది వేరే సంగతి. కానీ స్పీకర్ రిపీటెడ్‌గా అదే అంశాన్ని నొక్కి చెబుతుండటంతో? ఇది కూటమి ఎమ్మెల్యేలకు కూడా ఒక హెచ్చరికా అన్న అనుమానాలు కలుగుతున్నాయట పొలిటికల్ సర్కిల్స్‌లో. వైసీపీ ఎలాగూ అధికారికంగా ప్రకటించి మరీ? దూరంగా ఉంది. గత అసెంబ్లీ సమావేశాల్లో అధికార పక్షం శాసనసభ్యుల హాజరు కూడా? చాలా తక్కువగా ఉందట. రెండు రోజుల పాటు సగం మంది ఎమ్మెల్యేలు కూడా సభలో లేని పరిస్థితి. దీన్ని గమనించే? ఈసారన్నా ఒళ్ళు దగ్గర పెట్టుకుని సభకు హాజరవమంటూ స్పీకర్ పరోక్షంగా కూటమి నేతలకు కూడా వార్నింగ్ ఇచ్చినట్టు కనిపిస్తోందని అంటున్నారు. సభకు రాని వాళ్ళకు జీతాలెందుకని వైసీపీతో పాటు కూటమి ఎమ్మెల్యేలను కూడా దృష్టిలో ఉంచుకునే అన్నారన్నదే విశ్లేషకుల అభిప్రాయం. కేవలం వైసీపీ విషయంలోనే అయితే? ఆయన అంత స్ట్రాంగ్‌గా చెప్పబోరని, మొత్తం సభను ఉద్దేశించే ఘాటు వ్యాఖ్యలు చేసి ఉంటారని అంచనా వేస్తున్నారు.

# ఈ వాకింగ్ రూల్? తెలుసా..? ఇలా చేస్తే గుండె జబ్బులు అస్సలు రావు..!



ప్రస్తుతం చిన్నా పెద్దా అని తేడా లేకుండా అందరూ గుండెపోటు బారిన పడుతున్నారు. మారుతున్న జీవనశైలి, ఆహార అలవాట్ల కారణంగా గుండెపోటు బారిన పడుతున్న యువత సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. దాంతోపాటు ఊబకాయం, మధుమేహం, అధిక రక్తపోటు బాధితుల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈ క్రమంలో గుండె జబ్బులను తగ్గించుకునేందుకు నడక మంచిదని వైద్యులు చెబుతున్నారు. జిమ్ ల కన్నా నడక అత్యంత విలువైన సాధనం అని వివరిస్తున్నారు. నడకతో పాటు చిన్నపాటి వ్యాయామాలు శరీరంలో భారీ మార్పులు తీసుకొస్తాయని చెబుతున్నారు. ప్రస్తుతం వరల్డ్ వైడ్ గా ట్రెండింగ్ లో ఉన్న నడక పద్ధతి చాలా ఉపయోగకరమైనదని వైద్యులు వివరిస్తున్నారు. ఈ వ్యాయామం సులభమైనదని.. అలాగే సమర్థవంతమైన ఫిట్ నెస్ సీక్రెట్ అని చెబుతున్నారు. ఈ వ్యాయామం కారణంగా బరువు తగ్గడంతోపాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగవుతుందని వివరిస్తున్నారు. " ఎందుకు వస్తుందో తెలుసా..?" ఇక 6-6-6 నడక పద్ధతి అంటే.. 60 నిమిషాల నడక అనగా.. రోజులో ఉదయం 6 గంటలకు లేదా సాయంత్రం 6 గంటలకు 60 నిమిషాలు చురుకుగా నడవాలి. అలాగే 6 నిమిషాల వార్మ్-అప్ అంటే నడక ప్రారంభించే ముందు 6 నిమిషాల పాటు నెమ్మదిగా వార్మ్-అప్ చేయాలి. ఇది శరీరాన్ని వ్యాయామానికి సిద్ధం చేస్తుంది. ఆ తర్వాత 6 నిమిషాల కూల్-డౌన్ అనగా నడక ముగిసిన తర్వాత 6 నిమిషాలు నెమ్మదిగా నడవాలి. ఇది గుండె వేగాన్ని సాధారణ స్థితికి తీసుకురావడానికి సహాయపడుతుంది. ఈ విధానాన్ని డెయిలీ పాటిస్తే గుండెజబ్బులు దరిచేరవని వైద్యులు చెబుతున్నారు.

# దాల్చిన చెక్క పాలతో ఇన్ని లాభాలా – దెబ్బకు షుగర్ లెవల్స్ నియంత్రణలో..!!



దాల్చిన చెక్క. దీంతో వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. దాల్చిన చెక్క ఘాటుగా ఉంటుంది. ఇందులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. దాల్చిన చెక్కను తీసుకుంటే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. కానీ ఘాటుగా ఉంటుంది కాబట్టి దీన్ని నేరుగా తినలేరు. అయితే రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కాస్త దాల్చిన చెక్క పొడిని కలిపి తాగవచ్చు. దీంతో అనేక ప్రయోజనాలు కలుగుతాయి. షుగరు లెవల్స్ ను నియంత్రణలో ఉంచుతాయి. దాల్చిన చెక్క పాలను తీసుకోవటం వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దాల్చిన చెక్క పాలను తాగుతుంటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. దాల్చిన చెక్క వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. టైప్ 2 డయాబెటిస్ లేదా ప్రీ డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. డయాబెటిస్ ను అదుపులో ఉంచుకోవచ్చు. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే ఇరిటబుల్ బౌల్ సింద్రోమ్ అనే సమస్య ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. దాల్చిన చెక్క పాలను సేవిస్తే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. పాలలో, దాల్చిన చెక్కలో ఉండే అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. దీంతో సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అలాగే ఇన్‌ఫెక్షన్లు సైతం తగ్గుతాయి. దాల్చిన చెక్క పొడి కలిపిన పాలను తాగుతుంటే శరీరానికి క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. రాత్రి పూట దాల్చిన చెక్క పాలను సేవిస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మనస్సు ప్రశాంతంగా మారుతుంది. నిద్ర చక్కగా పడుతుంది. అలాగే దాల్చిన చెక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుతాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. బరువు తగ్గాలనే ప్రణాళికలో ఉన్నవారు ఈ పాలను రోజూ సేవిస్తుంటే ఫలితం ఉంటుంది. దాల్చిన చెక్క పాలలో సినమాల్డిహైడ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. కనుక శరీరం లోపల, బయట ఉండే వాపులు తగ్గిపోతాయి. అయితే గర్భిణీలు, అలర్జీలు ఉన్నవారు, రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడేవారు, లివర్ సమస్యలు ఉన్నవారు మాత్రం ఈ పాలను తాగకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# బెస్ట్ ఆప్షన్ ఏది అనేది ఇప్పుడే తేల్చుకోండి

మధుమేహం, ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతున్న నేటి కాలంలో, ప్రజలు తమ ఆహారపు అలవాట్ల పట్ల మరింత శ్రద్ధ చూపుతున్నారు. శుద్ధి చేసిన తెల్ల చక్కెరను తగ్గించి, ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలనే ధోరణి పెరుగుతోంది. ఈ ప్రత్యామ్నాయాలలో బెల్లం పొడి, బ్రౌన్ షుగర్ ప్రముఖమైనవి. రెండూ ఒకే విధంగా కనిపించినా, తీపిని అందించినా, వాటి తయారీ విధానం, పోషక విలువలు, ఆరోగ్యంపై వాటి ప్రభావం వేర్వేరుగా ఉంటాయి. ఈ తేడాలను అర్థం చేసుకోవడం ద్వారా సరైన ఎంపిక చేసుకోవచ్చు. బెల్లం పొడి.. చెరకు రసం లేదా తాటి రసం నుండి తయారుచేసిన సహజ స్వీటెనర్. దీనిని రసాయనికంగా శుద్ధి చేయరు. కాబట్టి ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి అనేక పోషకాలు అలాగే ఉంటాయి. దీనికి కొద్దిగా మట్టి రుచి ఉంటుంది. ఇది సాధారణంగా మన వంటకాలు, స్వీట్లు, టీలలో ఉపయోగిస్తారు.' బ్రౌన్ షుగర్ అనేది తెల్ల చక్కెర, బెల్లం పాకంతో (మొలాసిస్) కలిపిన మిశ్రమం. మొలాసిస్ వల్ల దీనికి తేలికపాటి క్యారమెల్ రుచి వస్తుంది. ఇది తెల్ల చక్కెర కంటే తక్కువ శుద్ధి చేసినప్పటికీ.. బెల్లం పొడిలా ఎక్కువ పోషకాలు ఇందులో ఉండవు. పోషక విలువలు పోల్చి చూస్తే.. బెల్లం పొడిలో తక్కువ మొత్తంలో ఐరన్, కాల్షియం, ఫాస్ఫరస్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. బ్రౌన్ షుగర్ ఎక్కువగా ఖాళీ కేలరీలను అందిస్తుంది. మొలాసిస్ నుండి చాలా తక్కువ ఖనిజాలు మాత్రమే లభిస్తాయి. తీపితో పాటు అదనపు పోషణ కావాలంటే బెల్లం పొడి మంచి ఎంపిక. బరువు తగ్గడానికి ఏది మంచిది? బెల్లం పొడి గానీ, బ్రౌన్ షుగర్ గానీ బరువు తగ్గడానికి మ్యాజిక్ సొల్యూషన్ కాదు. రెండింటిలోనూ కేలరీలు అధికంగా ఉంటాయి. కాబట్టి మితంగా తీసుకోవాలి. బ్రౌన్ షుగర్ తో పోల్చితే- బరువు తగ్గాలనుకునే వారికి ఇది కొద్దిగా బెటర్ ఆప్షన్ అన్నమాట్ కావాలంటే బెల్లం పొడిని ఎంచుకోండి. బేకింగ్ లేదా డెజర్ట్‌ల కోసం రుచిని ఇష్టపడితే బ్రౌన్ షుగర్‌ను ఎంచుకోవచ్చు. శుద్ధి చేసిన తెల్ల చక్కెర కంటే బెల్లం పొడి, బ్రౌన్ షుగర్ రెండూ మెరుగైనవే. బెల్లం పొడిలో ఎక్కువ పోషకాలు ఉంటాయి. ఆరోగ్యకరమైన జీవనశైలిని కోరుకునే వారు జగ్గేరి పౌడర్ ను ఎంచుకోవడం ఉత్తమం.



# విటమిన్? బి12 లోపం లక్షణాలు– జాగ్రత్తలు, నిర్లక్ష్యం చేస్తే డేంజర్..!!




మన శరీరంలో అనేక జీవక్రియలను సరిగ్గా నిర్వహించడంలో విటమిన్ బి12 ముఖ్య పాత్ర పోషిస్తుంది. నాడీ మండల వ్యవస్థ పనితీరును మెరుగు పర్చటంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. డీఎన్ఏ సంశ్లేషణకు సహాయం చేస్తుంది. విటమిన్ బి12 లోపం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. కొందరిలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ కొందరిలో స్వల్ప లేదా తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయి. బీ12 లోపం సరి చేసుకొనే విషయం లో నిర్లక్ష్యం చేస్తే ప్రాణం మీదకు తెచ్చుకోవటమేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. విటమిన్ బీ12 శరీరంలో జీవక్రియల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తుంది. మాంసాహారాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపించదు. శాకాహారుల్లో, కనీసం కోడిగుడ్లు తినని వారు లేదా పాలు తాగని వారు, పెరుగు, నెయ్యి వంటివి కూడా తినని వారిలో ఈ విటమిన్ లోపం ఏర్పడుతుంది. కొందరు మాంసాహారం తింటున్నా ఇతర పోషకాహారాలను తినకపోవడం వల్ల కూడా విటమిన్ బి12 లోపం ఏర్పడే అవకాశాలు ఉంటాయి. జీర్ణాశయ, పేగుల సమస్యలు ఉన్నా, శస్త్ర చికిత్సలు జరిగిన వారిలో, డయాబెటిస్ లేదా గ్యాస్ ట్రబుల్ మందులను వాడేవారిలో విటమిన్ బి12 లోపం వస్తుంది. బీ12 లోపం ఉంటే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత లోపిస్తాయి. కొందరు డిప్రెషన్ బారిన పడతారు. చిరాగ్గా అనిపిస్తుంది. ఇక రోజుకు ఎవరికి ఎంత మోతాదులో విటమిన్ బి12 అవసరం అవుతుందనే విషయానికి వస్తే 19 ఏళ్లకు పైబడిన వారికి రోజుకు 2.4 మైక్రోగ్రాముల మేర విటమిన్ బి12 అవసరం. విటమిన్ బి12 మనకు ఎక్కువగా జంతు సంబంధ ఉత్పత్తుల్లో లభిస్తుంది. మటన్ లివర్, కిడ్నీలు, చేపలు, రొయ్యలు, పాలు, చీజ్, పెరుగు, కోడిగుడ్లు, చికెన్ వంటి ఆహారాలను తరచూ తింటుంటే విటమిన్ బి12ను పొందవచ్చు. పలు శాకాహారాల్లోనూ మనకు విటమిన్ బి12 స్వల్ప మోతాదులో లభిస్తుంది. ఫోర్టిఫైడ్ సిరియల్స్, సోయా పాలు, బాదం పాలు, న్యూట్రిషనల్ ఈస్ట్, పుట్టగొడుగులు వంటి శాకాహారాలను తినడం వల్ల కూడా విటమిన్ బి12 లభిస్తుంది. కానీ వీటిల్లో స్వల్ప మోతాదులో మాత్రమే ఈ విటమిన్ ఉంటుంది. ఇలా విటమిన్ బి12 ఉన్న ఆహారాలను రోజూ తింటే ఆరోగ్యంగా ఉండవచ్చు.

# కోడి గుడ్లను ఎంతసేపు ఉడికించాలి..?




గుడ్డు సంపూర్ణ పోషకాహారంగా వైద్యులు చెబుతారు. గుడ్డులో ప్రొటీన్, అత్యవసరమైన 9 అమైనో ఆమ్లాలు, బి కాంప్లెక్స్ విటమిన్లు, డి విటమిన్ తో పాటుగా ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్లనే వైద్యులు కూడా రోజుకో గుడ్డు తినడం ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. ఈ కారణంతోనే చాలా మంది బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ లో ఉడికించిన గుడ్డును మరికొందరు ఆమ్లెట్ రూపంలో తీసుకోవడానికి ఇష్టపడుతుంటారు. మరి గుడ్లను ఎంతసేపు ఉడికించాలి..? మీకు తెలుసా..? శరీరానికి అవసరమయ్యే ప్రొటీన్లు గుడ్డులో చాలా ఎక్కువగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. అందుకే గుడ్డును సంపూర్ణ పోషకాహారమని నిపుణులు అంటారు. కనీసం రోజుకు ఒక్క కోడి గుడ్డు అయినా తినాలని సూచిస్తుంటారు. డైలీ ఉడకబెట్టిన గుడ్డును తినడం వల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు. అయితే గుడ్లను ఎంతసేపు ఉడికిం చాలని చాలామందికి సందేహం ఉంటుంది. అయితే గుడ్డును 4 నుంచి 6 నిమిషాలు ఉడికిస్తే పై పొర లైట్ గా గట్టిపడుతుంది. లోపలి పచ్చసొన మాత్రం జిగురులా ఉంటుంది. జపాన్ లో ఇలా తింటారు." ఇక గుడ్డును 7 నుంచి 9 నిమిషాల పాటు ఉడికిస్తే మీడియమ్ బాయిలింగ్ అంటారు. తెల్లసొన ఉడుకుతుంది. పచ్చసొన కొద్దిగా ఉడికి క్రీమీగా మారుతుంది. దీంట్లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది. సలాడ్స్ లో అధికంగా వాడతారు. ఇక గుడ్డును 10-12 నిమిషాలు ఉడికిస్తే దాన్ని హార్డ్ బాయిలింగ్ అంటారు.

# పచ్చళ్ళు తెగ తింటున్నారా? అయితే ఈ రోగాలు పక్కా.. రాసుకోండి!

చాలామంది నిలువ పచ్చళ్లను ఇష్టంగా తింటూ ఉంటారు. అయితే విపరీతంగా పచ్చళ్ళను తినడం మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పచ్చళ్ళు అధిక వినియోగం వల్ల ఆరోగ్య ప్రమాదాలు పెరుగుతాయని పోషకాహార నిపుణులు సైతం చెబుతున్నారు. రుచికరంగా ఉన్నాయని పచ్చళ్ళు పదేపదే తినేవారు ఆరోగ్యం విషయంలో అలర్ట్ అవ్వాల్సిందేనని, తమ అలవాట్లు మార్చుకోవలసినదేనిని హెచ్చరిస్తున్నారు. పచ్చళ్ళు ఎక్కువ తింటే అనారోగ్యాలు పచ్చళ్ళు వినియోగం కారణంగా మన శరీరంలో అధికస్థాయిలో సోడియం చేరుతుంది. ఇది మన శరీర ఆరోగ్యాన్ని పాడుచేస్తుంది. నిలువ పచ్చడిలో ఉండే అధిక సోడియం కారణంగా హైపర్ టెన్షన్ తో పాటు, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఇక పచ్చళ్లలో కాస్త నూనెను కూడా ఎక్కువగా ఉపయోగించడం వల్ల ఇది మన ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి, బరువు పెరగడానికి దోహదం చేస్తుంది. మరిన్ని కనుగొనండి ఆరోగ్యం ఆరోగ్యంగా ఆరోగ్యాన్ని ఆరోగ్య ఆరోగ్యానికి రాజకీయ పుస్తకాలు భారతీయ సంగీత సాధనాలు పచ్చళ్లలో ఉప్పు, కారం, మసాలాలతో సమస్యలు పచ్చళ్ళు ఎక్కువగా తినేవారిలో అందులో ఉప్పు ఎక్కువగా ఉండటం వలన కిడ్నీల పనితీరుపైన భారం పడుతుంది. పచ్చళ్లలో ఉప్పు, కారం, మసాలాలు ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణ సంబంధిత మైన సమస్యలు వస్తాయి. కడుపు, పేగుపూతలు వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. అంతేకాదు పచ్చళ్ళు ఎక్కువ తినేవారిలో పోషకాహార లోపం ఏర్పడుతుంది. పచ్చళ్లలో వేసే పదార్థాలు శరీరానికి ఏమాత్రం పోషకాలను ఇవ్వవు. పైపెచ్చు ఇవి ఆరోగ్యాన్ని పాడు చేస్తాయి. నిల్వ పచ్చడికి ప్రత్యామ్నాయం ఇదే నిలవ పచ్చడిని తినడం బదులు అప్పటికప్పుడు నూరుకునే పచ్చళ్లను చేసుకుని తింటే మంచిది. వీటిలో సోడియం తక్కువ ఉంటుంది. ఇంట్లో మనం ఎప్పటికప్పుడు పచ్చడి తయారు చేసుకుని తినడం ఇష్టంగా తినే వారికి ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా చెప్పవచ్చు.






# షారూక్ ఖాన్ కొడుకు తొలి వెబ్ సిరీస్..




బాలీవుడ్ సూపర్‌స్టార్ షారూక్ ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్ ఇండస్ట్రీలో డైరెక్టర్ గా అరంగేట్రం చేశాడు. ఆయన తెరకెక్కించిన ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ అనే వెబ్ సిరీస్ రీసెంట్ గా నెట్ ఫ్లిక్స్ లో రిలీజైంది. ఈ సిరీస్ కు మిశ్రమ స్పందన వస్తోంది. సిరీస్ గ్రాండ్ గా ప్రారంభమై.. సాగుతున్నా కొద్దీ చివరి ఎపిసోడ్లలో కొంత నిరుత్సాహ పర్చింది. సిరీస్ కాస్త లాగ్ అయినట్లు ఆడియెన్స్ భావిస్తున్నారు. ఇక పాజిటివ్ ఏంటంటే సిరీస్ లో క్యామియో, క్యారెక్టర్లు, డైలాగులు కొత్త అనుభూతిని ఇచ్చాయి. కానీ, స్టార్ నటులు మోనా సింగ్, గౌతమీ కపూర్ లాంటి వాళ్లను సరిగ్గా ఉపయోగించుకోలేకపోయారన్నది మరికొందరి వాదన. ఇక ఈ సిరీస్ లో క్లైమాక్స్ బిగ్గెస్ట్ ఫెయిల్యూర్ గా మిగిలిపోయింది. ప్రారంభ ఎపిసోడ్స్ లో కాస్త మంచి ఇపాక్ట్ క్రియేట్ చేసుకున్నా.. అది క్లైమాక్ వల్ల స్పాయిల్ అయిపోయింది. అది సిరీస్ మొత్తం మీద ప్రభావం చూపించింది. ఈ సిరీస్ బాలీవుడ్ పై సెటైర్ తో కూడిన స్టోరీలాగా ఉంది. కానీ, డైరెక్టర్ హిందీ సినిమా మూలా దాకా పూర్తిగా లోతుగా వెళ్లలేదు. రాఘవ్ జుయాల్ ప్రదర్శన అద్భుతంగానే ఉంది. కానీ బాబీ దేవోల్ పై అంచనాలు అందుకోలేదు. ఆయనపై సిరీస్ రిలీజ్ కు ముందు భారీ అంచనాలు ఉన్నాయి. కానీ అవి అందుకోవడంలో ఫెయిల్ అయ్యారు. అలాగే బాలీవుడ్ సినిమాల నుంచి అనేక రిఫరెన్స్ లు ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్ లో ఉన్నాయి. ఉదాహరణకు నెపోటిజం, విమర్శల గురించి ప్రస్తావన ఉంది. అయితే, ఈ సిరీస్ లో కొత్తగా చెప్పేదేమీ లేకపోవడం, ముఖ్యంగా హిందీ సినిమా గురించి ఇప్పటికే తెలిసిన అంశాలను మాత్రమే ప్రస్తావించడం, ప్రేక్షకుల నిరాశకు కారణమయ్యాయి. ఇది కొద్దిగా ఫన్ అండ్ ఏడు ఎపిసోడ్ ల సీరియస్ డ్రామాగా ఉంది. ఎక్కువ ఎపిసోడ్ లు సీరియస్ టోన్ లోనే ఉన్నాయి. దీంతో దీనిపై నెటిజల్ భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు ఇది డీసెంట్ గా ఉందని అంటుండగా.. ఇది ఎక్కువ ఎపిసోడ్ ల కారణంగా అంచనాలు అందుకోలేదని మరికొందరు తమ అభిప్రాయం వెల్లడిస్తున్నారు. ఓవరాల్ గా ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్ లో కొత్తగా ఏమీ లేదు. అలాగే లెంగ్త్ ఎపిసోడ్స్, హిందీ ఆడియెన్స్ కు తెలిసిన టాపిక్ అవ్వడం దీనికి ప్రతికూలత అని చెప్పుకోవచ్చు.


# స్టార్ బాయ్.. ఈసారి డిఫరెంట్ ఛాయిస్..!



: స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ.. డీజే టిల్లు ముందు వరకు అతన్ని ఎవరు పట్టించుకోలేదు. కానీ ఎప్పుడైతే డీజే టిల్లు వచ్చిందో అతని రేంజ్ మారిపోయింది. ఆ సినిమాలో జస్ట్ డైలాగ్స్ తోనే ఆడియన్స్ ని ఫిదా అయ్యేలా చేశాడు సిద్ధు. ఆ క్రేజ్ తో టిల్లు స్క్వేర్, జాక్ సినిమాలు చేశాడు. టిల్లు స్క్వేర్ అనుకున్నట్టుగానే 100 కోట్లు కొట్టగా జాక్ మాత్రం పెద్ద షాక్ ఇచ్చింది. జాక్ సినిమా విషయంలో అన్ని వేళ్లు హీరో సిద్ధు వైపే చూపించాయి. బొమ్మరిల్లు భాస్కర్ రాసుకున్న కథలో సిద్ధు ఇన్వాల్వ్ మెంట్ ఎక్కువ అవ్వడం వల్లే అవుట్ పుట్ అలా వచ్చిందన్న టాక్ వినిపించింది. జాక్ ఇచ్చిన షాక్ తో సిద్ధు.. ఐతే జాక్ ఇచ్చిన షాక్ తో సిద్ధు జాగ్రత్త పడుతున్నాడు. ప్రస్తుతం నీరజ కోన డైరెక్షన్ లో తెలుసు కదా సినిమా చేస్తున్నాడు సిద్ధు. ఆ సినిమా నెక్స్ట్ మంత్ రిలీజ్ కాబోతుంది. ఇక ఈ సినిమా తర్వాత ఒక డిఫరెంట్ సినిమా చేయబోతున్నాడట. పరదా సినిమా డైరెక్టర్ ప్రవీణ్ కంద్రేగుల డైరెక్షన్ లో సిద్ధు సినిమా ఉంటుందని టాక్. సినిమా బండితో సెన్సేషన్ అనిపించిన ప్రవీణ్ రీసెంట్ గా సమంత నిర్మాణంలో శుభం సినిమా చేశాడు. అది ఓకే అనిపించుకుంది. ఐతే రీసెంట్ గా వచ్చిన పరదా మాత్రం నిరాశపరచింది. సినిమాను అసలు జనాలు పట్టించుకోలేదు. ప్రవీణ్ కూడా ఆ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకున్నాడు కానీ వర్క్ అవుట్ కాలేదు. ఐతే ఈసారి స్టార్ బాయ్ సిద్ధుతో ప్రవీణ్ సినిమా ఉంటుందని తెలుస్తుంది. ఇది అటు సిద్ధుకి, ఇటు ప్రవీణ్ ఇద్దరికి కూడా మంచి అటెంప్ట్ అయ్యేలా ఉంటుందట. ఈ సినిమా డిఫరెంట్ కాన్సెప్ట్ తో వస్తుందని అంటున్నారు. త్వరలోనే సినిమా అనౌన్స్ మెంట్ ఇంకా మిగతా డీటైల్స్ వెల్లడిస్తారని తెలుస్తుంది. అసలు సిసలైన టాస్క్.. ప్రవీణ్ కంద్రేగుల సిద్ధు జొన్నలగడ్డ డెఫినెట్ గా ఈ కాంబో మూవీ ఆడియన్స్ లో మంచి బజ్ క్రియేట్ చేస్తుంది. ఐతే డిఫరెంట్ గా సినిమా తీయడం వరకు కాదు సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడమే ఇప్పుడు అసలు సిసలైన టాస్క్ గా మారింది. మరి ఈ విషయంలో ఈ కాంబో మేకర్స్ ఎలాంటి స్టెప్ తీసుకుంటారో చూడాలి. సిద్ధు జొన్నలగడ్డ తెలుసు కదా తర్వాత బడాస్ అనే సినిమాతో పాటు కోహ్నూర్ అనే మూవీ కూడా చేస్తున్నాడు. వీటితో పాటు ప్రవీణ్ తో సినిమా కూడా త్వరలోనే సెట్స్ మీదకు వెళు ్తందని తెలుస్తుంది.

# కల్కి2 నుంచీ దీపికా ఔట్.. నాగ్ అశ్విన్ ఆసక్తికర పోస్ట్!


: దీపికా పదుకొనే.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా భారీ పాపులారిటీ సంపాదించుకున్న ఈమె.. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా వచ్చిన 'కల్కి2898ంఆ' సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. మొదటి సినిమాతోనే భారీ బ్లాక్ బాస్టర్ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాతో దీపిక పేరు మారుమ్రోగిపోయింది కూడా.. కల్కి సక్సెస్ అవడంతో.. మళ్లీ ప్రభాస్ తో జతకట్టే అవకాశం దీపికాకు లభించింది. అలా ప్రభాస్ హీరోగా.. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వస్తున్న 'స్పిరిట్' మూవీలో దీపిక హీరోయిన్ గా నటిస్తోంది అంటూ వార్తలు వచ్చాయి. కానీ సడన్ గా ఆమెను తప్పించి, ఆమె స్థానంలో యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రిను రంగంలోకి దింపారు. అదే సమయంలో దీపికా పదుకొనేను హీరోయిన్ గా ఈ సినిమా నుండి తప్పించడంపై కూడా సందీప్ రెడ్డివంగా పలు ఆసక్తికర పోస్టులు పంచుకున్న విషయం తెలిసిందే. అటు సందీప్ ఇటు దీపిక మధ్య సోషల్ మీడియాలో చిన్నపాటి వార్ కూడా జరిగింది. అదే సమయంలో చాలామంది దీపికాకు అండగా నిలిచారు. ఇకపోతే కల్కి సినిమా హిట్ కొట్టడంతో కల్కి సీక్వెల్ లో కూడా దీపిక నటిస్తోంది అంటూ పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. కానీ నిన్న ఆమెను తొలగిస్తున్నట్టు వైజయంతి మూవీస్ బ్యానర్ అధికారికంగా ప్రకటించింది. దీంతో ఆమెపై పెద్ద ఎత్తున నెగెటివిటీ నెలకొంది. ప్రస్తుతం ఎక్కడ చూసిన సోషల్ మీడియాలో దీపికాపై వ్యతిరేకంగా పోస్టులు వెలువడుతున్నాయి. ఇలాంటి సమయంలో కల్కి డైరెక్టర్ నాగ్ అశ్విన్ షేర్ చేసిన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ.. ఇప్పుడు అందరిలో పలు రకాల అనుమానాలు రేకెత్తిస్తోంది అని చెప్పవచ్చు. అసలు విషయంలోకి వెళ్తే.. కల్కి 2898ంఆ సినిమాలోని కృష్ణుడి ఎంట్రీ సీన్ ను షేర్ చేస్తూ.. అందులో " కర్మను ఎవరు కూడా తప్పించలేరు. నీ కర్మకు నువ్వే బాధ్యుడివి.. కాబట్టి నీ కర్మను నువ్వు అనుభవించాల్సిందే " అంటూ అశ్వద్ధామకు కృష్ణుడు చెప్పే డైలాగ్ ఉంది. ఈ సీన్ ఆయన షేర్ చేస్తూ ఒక ఆసక్తికర క్యాప్షన్ కూడా పంచుకున్నారు." జరిగిపోయిన దానిని ఎవరు మార్చలేరు. కానీ ఆ తర్వాత ఏం జరగాలో మీరు ఎంచుకోవచ్చు" అంటూ రాసుకువచ్చారు. ఈ పోస్టును దీపికాను ఉద్దేశించే పోస్ట్ పెట్టారని అటు నెటిజన్స్ కూడా కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే నాగ్ అశ్విన్ దీపికాకు ఏదో చెప్పాలని చూస్తున్నారని.. అందులో భాగంగానే జరిగిపోయిన దానిని వదిలేసి భవిష్యత్తులో జరిగే దాని గురించి ఆలోచించమని ఆమెకు ఇండైరెక్టుగా సలహా ఇస్తున్నారంటూ కూడా నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు.





# 'ఎవరేం చెప్పినా.. మనం ఎవరిలా ఉండక్కర్లేదు'

టాలీవుడ్ యువ నటుడు తనూజ్ చంద్రమౌళి రీసెంట్ గా లిటిల్ హార్ట్స్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ ను అందుకున్న విషయం తెలిసిందే. చిన్న సినిమాగా రిలీజ్ అయిన ఆ మూవీతో పెద్ద విజయాన్ని సొంతం చేసుకున్నారు. రీసెంట్ గా లిటిల్ హార్ట్స్ సక్సెస్ మీట్ లో స్టార్ హీరో విజయ్ దేవరకొండ.. పలు వ్యాఖ్యలు చేస్తూ మౌళికి సజెషన్స్ ఇచ్చారు. ఎవడెవడో ఏం అడ్వైజ్ లు ఇచ్చినా మనం ఎవరిలా ఉండక్కర్లేదని విజయ్ తెలిపారు. "నేను ఒక వీడియో చూశా.. అందులో మౌళి.. ఈయన మా నాన్న అని చెప్పాడు.. ఈవిడ మా అమ్మ అని తెలిపాడు.. జీవితంలో ఇంతకంటే బిగ్ సక్సెస్ సాధించలేవు. ఎవరైనా ఏమైనా సలహాలు ఇచ్చినా.. మనం ఎవరిలా ఉ ండక్కర్లేదు" అని అన్నారు. "మీ పేరెంట్స్ మౌళి అని పేరు పెట్టారు. మనం ఇంకొకరిలా ఉండాలని అనుకోకూడదు" అని తెలిపారు. ప్రస్తుతం విజయ్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లోకి సినిమాల్లో వచ్చి స్టార్ హీరోగా మారిన విజయ్ దేవరకొండ.. మంచి సజెషన్ ఇచ్చారని చెబుతున్నారు. అయితే లిటిల్ హార్ట్స్ సక్సెస్ సెలబ్రేషన్స్ లో భాగమవ్వాలనే ఈవెంట్ కు వచ్చానని విజయ్ తెలిపారు. తన ఈ సినిమాకు సంబంధించిన ప్రతి విషయం తమ్ముడు ఆనంద్ నుంచి తెలిసేని చెప్పారు. మూవీ టీమ్ అందరినీ చూడగానే ప్రత్యేకమైన అనుబంధం పెరిగిందని, అందుకే సినిమా హిట్ అవ్వాలని కోరుకున్నానని పేర్కొన్నారు. సక్సెస్ సాధించాక.. వారి కళ్లల్లో కనిపించిన ఆనందం చూస్తున్నప్పుడు తనకు ఎంతో తృప్తినిచ్చిందని విజయ్ వెల్లడించారు. ఎవరి అండ లేకుండా వాళ్లను వాళ్లు నమ్మి స్నేహితులంతా కలిసి చేసిన సినిమా ఇది అని చెప్పారు. అందుకే మూవీ హిట్ అవ్వడం ఎంతో కీలకమైనదని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితాలు మారిపోతాయని తెలిపారు. అయితే సినిమా బృందానికి సంబంధించిన వాళ్లతో పాటు పక్కన ఉన్న ఇంకో పది ఇరవై మంది జీవితాలు కూడా త్వరలో మారిపోతాయని అంచనా వేశారు. అదే సమయంలో తనూజ్మౌ ళి తదుపరి సినిమా కోసం తానెంతో ఎదురు చూస్తున్నట్లు పేర్కొన్నారు. టీమ్ అంతా మరిన్ని సక్సెస్ ఫుల్ సినిమాలు చేయాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రస్తుతం విజయ్ కామెంట్స్.. సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి



విజయ సారథి

శనివారం 20-09-2025

# అర్జీదారులు సంతృప్తిచెందేలా పిజిఆర్ఎస్ ఫిర్యాదులను పరిష్కరించాలి

గ్రామాల్లో, పట్టణాల్లో వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలి

రూఫ్ లెవెల్ లో ఉన్న ఇళ్లను వారం లోపు పూర్తిచేయాలి

ఇంటి పట్టాల కోసం దరఖాస్తుల పరిశీలనను త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు(విజయసారథి):అర్జీదారులు సంతృప్తిచెందేలా పిజిఆర్ఎస్ ఫిర్యాదులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ నుండి పిజిఆర్ఎస్, పారిశుధ్య నిర్వహణ, ఉల్లి ఎన్యూమరేషన్, యూరియా సరఫరా, హౌసింగ్, ఎమ్ ఎస్ ఎమ్ ఈ పార్క్ ల ఏర్పాటు కొరకు భూమి గుర్తింపు తదితర అంశాలపై మండల స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ ను సీరియస్ గా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉన్నత స్థాయిలో ఈ అంశంపై సమీక్ష జరుగుతోందన్న విషయం గుర్తించుకోవాలని సూచించారు. పిజిఆర్ఎస్ కి సంబంధించి వచ్చిన అర్జీలలో ఆర్థిక సంబంధం లేని సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సమస్య పరిష్కారం చేస్తూ అర్జీ దారునికి ఇచ్చే ఎండార్స్మెంట్ ను అర్థమయ్యే రీతిలో ఇవ్వాలని సూచించారు.పిజిఆర్ఎస్ కి సంబంధించి కాల్ సెంటర్ ద్వారా అర్జీ దారుల నుండి వచ్చిన ఫీడ్ బ్యాక్ బాగా లేదని, ప్రజలు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీదారులతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యను ఓపిగ్గా వినాలని సమస్యను పరిష్కరించిన తరువాత ఎండార్స్మెంట్ ను వాట్సప్ ద్వారా అర్జీదారునికి పంపించి, ఫోన్లో మాట్లాడాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే వీడియో కాన్ఫరెన్స్ నాటికి పిజిఆర్ఎస్ కాల్ సెంటర్ ఫీడ్ బ్యాక్ లో పురోగతి రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.వర్షాకాల పరిశుభ్రత కు సంబంధించి డెంగ్యూ, మలేరియా లాంటి సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలను పకడ్బందీగా చేయాలన్నారు.డ్రైన్ లను క్లీన్ చేయాలన్నారు.ఫాగింగ్ ఆపరేషన్, పబ్లిక్, కమ్యూనిటీ టాయిలెట్ లను శుభ్రం చేయించాలన్నారు.వాటర్ క్వాలిటీ టెస్టింగ్ కార్యక్రమాలను చేయాలన్నారు.ఫ్రైడే రోజు డ్రై డే నిర్వహించాలన్నారు. పాఠశాలలో కమ్యూనిటీ హ్యాండ్ వాష్ అనే అవగాహన కార్యక్రమాలను కూడా చేయించాలన్నారు.ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ శుభ్రం చేసి క్లోరినేషన్ లాంటి కార్యక్రమాలను చేయించాలన్నారు.తాగునీటి సోర్సెస్ అన్నీ శుభ్రంగా ఉండాలన్నారు.మూడవ శనివారం నాడు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో టాయిలెట్ల ను వాడేలా సచివాలయ సిబ్బంది ద్వారా అవగాహన కల్పించాలని కలెక్టర్ సీఈవో, మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు.క్లాప్ మిత్ర లకు వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిపివో ను ఆదేశించారు.జిల్లాలో ఏవైనా పాఠశాల భవనాలు, అంగన్వాడీ కేంద్రాల భవనాలు ఏ స్థితిలో ఉన్నాయో సంబంధిత శాఖల ఇంజనీర్ లతో వెరిఫై చేయించాలని, ఒకవేళ భవనం శిథిలమైన స్థితిలో ఉంటే వెంటనే మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఈఓ,ఐసిడిఎస్ పిడి లను ఆదేశించారు.పిల్లల రక్షణ ముఖ్యమని, ఇటీవల గోడ కూలి మృతిచెందిన విద్యార్థి అంశాన్ని ప్రస్తావించారు. ముందుగానే జాగ్రత్త పడాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్లాంటేషన్ కవరేజ్ లో జిల్లా చాలా వెనుకబడి ఉందని, మరింత లక్ష్యాన్ని పెంచి ప్లాంటేషన్ కార్యక్రమాలను ముమ్మరంగా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు.హౌసింగ్ కి సంబంధించి రూఫ్ లెవెల్ లో ఉన్న 1565 ఇళ్లను వారం లోపు పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గోనెగండ్ల, పత్తికొండ, ఓర్వకల్లు, కోసిగి తదితర మండలాలు ఇళ్ళ నిర్మాణాల్లో వెనుకబడి ఉన్నాయన్నారు..వచ్చే వీడియో కాన్ఫరెన్స్ నాటికి ఇళ్ల నిర్మాణాలలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇంటి పట్టాల కోసం వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి అర్హులను నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆదోని అర్బన్, ఎమ్మిగనూరు రూరల్, అర్బన్ లో ఎక్కువ పెండింగ్ ఉందని, త్వరితగతిన వీటి వెరిఫికేషన్ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. సుమోటో కాస్ట్ వెరిఫికేషన్ కి సంబంధించి కర్నూలు అర్బన్, కర్నూలు రూరల్, ఆదోని అర్బన్ లో ఎక్కువగా పెండింగ్ లో ఉన్నాయని, అదనపు సిబ్బందిని నియమించుకుని నైట్ షిఫ్ట్ లు వేడుకుని ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ ల ఏర్పాటు కొరకు కోడుమూరు, ఆదోని, ఆలూరు,పత్తికొండ నియోజకవర్గాల్లో త్వరితగతిన భూమిని కేటాయించాలని ఆయా మండలాల తహసీల్దార్ లను ఆదేశించారు. రైతులు ఉల్లి పంట పక్వానికి వచ్చిన తర్వాత కోసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎర్లీ ఖరీఫ్ సీజన్ లో వర్షాల కారణంగా దెబ్బ తిన్న ఉల్లి పంట కి ఎన్యూమరేషన్ ప్రక్రియ జాగ్రత్తగా చేయాలని, పెండింగ్ లో ఉన్న మండలాలు త్వరితగతిన పూర్తి చేసి నివేదిక పంపాలని కలెక్టర్ ఆదేశించారు.పెండింగ్ లో ఉన్న ఈ క్రాప్ బుకింగ్ కూడా పూర్తి చేయాలన్నారు.యూరియా పంపిణీకి సంబంధించి సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. యూరియా రిక్వైర్మెంట్ ఉన్న చోట సంబంధిత రైతు సేవ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జరుగుతున్న ఈ క్రాప్ బుకింగ్ 100 శాతం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు.కోర్టు కేసుల్లో నిర్లక్ష్యం వహించకూడదని, సకాలంలో స్పందించి అప్పీల్స్ ఫైల్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్-2 కు సంబంధించి రూపొందించిన అంగికార్ 2025 పోస్టర్లను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యకు శాపంగా మారిన 77 జీవోను రద్దు చేయాలి




మంత్రాలయం(విజయసారథి):ఉన్నత విద్యకు శాపంగా మారిన ప్రభుత్వ 77 జీవోను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తామస్ డిమాండ్ చేశారు. రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంత్రాలయం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం దగ్గర విద్యారంగ సమస్యల పరిష్కారానికి ధర్నా నిర్వహించారు. డిగ్రీ అడ్మిషన్ ఆన్లైన్ విధానాన్ని రద్దుచేసి పాత విధానంలో కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. వైద్య విద్య ప్రైవేటీకరణను ఆపాలన్నారు.

# పాలకులు నియోజకవర్గ సమస్యలు పట్టించుకోవాలి




మంత్రాలయం(విజయసారథి):ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు మంత్రాలయం నియోజకవర్గం సమస్యలు పట్టించుకోవాలని జై భీమ్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిక్కం జానయ్య అన్నారు. బాలురకు బాలికలకు మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలకు స్థలం చూపించి నిర్మాణం చేపట్టాలన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్వో, ఎంపీడీవోకు వినతిపత్రం ఇచ్చారు.

# ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల లబ్ధి అర్హులైన పేద ప్రజలకు తప్పకుండా అందించాలి

బడి ఈడు పిల్లలు అందరూ బడిలో ఉండేలా విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి

మాతా శిశు సంరక్షణ - పోషణ్ అభియాన్ అమలు నిర్దేశిత లక్ష్యాల మేరకు పక్కాగా జరగాలి

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురము(విజయసారథి):సంక్షేమ శాఖలపై, జిల్లా విద్యా శాఖలపై సమీక్షిస్తూ పేద ప్రజలకు అందాల్సిన లబ్ధి అర్హులైన వారికి తప్పకుండా అందాలని, బడిఈడు పిల్లలు అందరూ బడిలో ఉండేలా విద్యా శాఖ చర్యలు తీసుకోవాలని, మాల్ న్యూట్రిషన్, పోషకాహార లోపం లేకుండా ఉండేలా మాతా శిశు సంరక్షణ ఉండేలా పోషన్ అభియాన్ నిర్దేశిత లక్ష్యాలు అమలు అయ్యేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నందు సంక్షేమ మరియు విద్యా శాఖలతో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైనిక సంక్షేమ శాఖకు సంబంధించి భవనానికి స్థలం, ఎక్స్ సర్వీస్ మన్ లకు సంబంధించి పెండింగ్ పోస్టింగ్ అంశాలపై త్వరలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యా శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారు సమన్వయంతో పని చేసి అంగన్వాడీ కేంద్రాలను దగ్గరలోని పాఠశాలల్లో ఏర్పాటు చేయడానికి అవకాశం ఉన్నవి మరొకసారి పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. బడిఈడు పిల్లలు అందరూ బడిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయుల ఖాళీల వివరాలను తెలపాలని సూచించారు. డీఈఓ మరియు సమగ్ర శిక్ష ఎపిసి సమన్వయంతో ఎంఈఓల సమీక్ష కలసి చేయాలని, పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లు ఎక్కడైనా మరమ్మత్తులకు గురి అయి ఉంటే పనిచేసేలా సంబంధిత ఏజెన్సీకి తెలిపి చర్యలు సత్వరమే తీసుకోవాలని, పాఠశాలల్లో ఇంజనీరింగ్ విభాగం పనులు, పీఎంశ్రీ సంబంధిత పెండింగ్ పనులు నాణ్యతగా చేపట్టి పూర్తి చేసి నిధులను సద్వినియోగం చేయాలని సూచించారు. పీఎం శ్రీ సంబంధించి 44 పాఠశాలలకు సంబంధించి మాస్టర్ ప్లాన్ సత్వరమే తయారు కావాలన్నారు. ఆ మేరకు పనులు చేపట్టాలని సూచించారు. స్కూల్ సేఫ్టీ ఆడిట్ చేసిన మేరకు ఎక్కువ మరమత్తులు కలిగిన, శిథిలావస్థలో ఉన్న పాఠశాల గదుల్లో పిల్లలకు బోధన చేయరాదని, ఆ మేరకు ధృవీకరించాలని తెలిపారు. పాఠశాలలో మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్ ఉండేలా చూడాలని, ఎక్కడైనా నూతనంగా మరుగుదొడ్లు అవసరమున్నట్లు గుర్తిస్తే ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థిని విద్యార్థులు పాఠశాలల్లో నోట్ పుస్తకం నందు టీచర్ చెప్పే అంశాలు తప్పకుండా నోట్ చేసేలా చూడాలని సూచించారు. పాఠశాలల్లో, కేజీబీవీ లలో, సంక్షేమ వసతి గృహాలలో, గురుకుల పాఠశాలల్లో పాల్ ట్యాబ్ ల వినియోగ సమయం ఎక్కువగా ఉండేలా చూడాలని తద్వారా విజ్ఞానం పెరుగుతుందని, పర్యవేక్షణ, సమీక్ష ఉండాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలపై సమీక్షిస్తూ స్టాచుటరీ సమావేశాలు, కార్యక్రమాల నిర్వహణ క్రమం తప్పకుండా చేయాలని, వసతి గృహాల్లోని విద్యార్థులకు వసతి, విద్య, వారి విద్యా ప్రమాణాల మెరుగుదలకు పర్యవేక్షణ, పరిశుభ్రమైన వాతావరణం, రక్షిత మంచి నీరు ఉండాలని, మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ ఉండేలా చూడాలని, వంట గదులను శుచిగా ఉంచాలని, మెనూ మేరకు ఆహారం నాణ్యంగా అందించాలని సూచించారు. అవసరం మేరకు పంచాయతీ నుండి పారిశుధ్యానికి సంబంధించి సపోర్ట్ చేస్తామని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయో వృద్ధుల శాఖ ద్వారా దివ్యాంగులకు కృత్రిమ అవయవ పరికరాలు అందించడం, యుడిఐడి కార్డు లేని అర్హులైన వారికి అందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ కార్పొరేషన్ల నుండి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సుగాలి తండాల్లోని ఎస్టీలకు ఆధార్, రేషన్ కార్డు తదితర కార్డులు అర్హత మేరకు పొంది ఉన్నారా అని ఒక హ్యాబిటేషన్ నందు సర్వే చేయాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా గ్రామ స్థాయి వరకు సేవలు పక్కాగా అందాలని, పోషన్ ట్రాకర్ యాప్ నందు నమోదు చేసే వివరాలు వాస్తవికంగా ఉండాలని, పోషకాహార లోపంతో ఉన్న మాల్ న్యూట్రిషన్ పిల్లలు, బరువు తక్కువ గల పిల్లలు వంటి వివరాలు, వారికి అందిస్తున్న సపోర్ట్, తీసుకోవాల్సిన చర్యలు, ప్రోగ్రెస్ తదితరాలు చేపట్టాలని, నిర్దేశిత ప్రొఫార్మాలో సిడిపిఓ, సూపర్వైజర్లు సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.ఈ సమీక్షలో జిల్లా విద్యా శాఖ అధికారి ప్రసాద్ బాబు, ఏపీసీ సమగ్ర శిక్ష శైలజ, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, జిల్లా బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారిణి కుష్బూ కొఠారి, జిల్లా మహిళా శిశు సంక్షేమ మరియు సాధికార అధికారిణి నాగమణి, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల శాఖ అధికారిణి అర్చన, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, బిసి, ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు పై శిక్షణ



కిర్లంపూడి(విజయసారథి):కిర్లంపూడి ఎండిఓ ఆఫీస్ నందు ధాన్యం కొనుగోలు పై విఏఏ మరియు పి పి సి స్టాఫ్ కు విఆర్వోలుకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో సుధా మాధురి సివిల్ సప్లై డిపార్ట్మెంట్ నుండి నుండి వచ్చిన టెక్నికల్ అసిస్టెంట్స్ దుర్గాప్రసాద్ గారు శ్రావణి గారు ఎంఎస్ఓ పాల్గొనడం జరిగింది. దాన్ని కొనుగోలు అప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే రైతులకు కనీసం పద్ధతులను తెలపడం నాణ్యత ప్రమాణాలను వివరించడం జరిగింది.

# సీఐడీ అదుపులో ఆర్డీవో మురళి

అమరావతి, ఆగస్టు19: మదనపల్లె పూర్వ ఆర్డీవో మురళిని తిరుపతి సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్ కలెక్టరేట్లో ఫైల్స్ దహనం కేసులో మురళికి సుప్రీం కోర్టు నిన్న (గురువారం) బెయిల్ రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం మురళిని సీఐడీ పోలీసులు అదుపులోకి తీసుకుని తిరుపతి పద్మావతిపురంలోని సీఐడీ కార్యాలయానికి తరలించారు. రెవెన్యూ ఫైళ్ల దహనంపై దాదాపు ఆరు గంటల పాటు మురళిని సీఐడీ అధికారులు విచారించారు. అనంతరం అతడిని చిత్తూరు కోర్టుకు తరలించారు. ఈకేసులో ఏ2గా ఉన్న మురళి.. మదనపల్లె ఆర్డీవోగా ఉన్న సమయంలో ప్రభుత్వ భూముల ఫ్రీహోల్డ్లో అనేక అక్రమాలు చేసినట్లు సీఐడీ తేల్చింది. మొత్తం 48,360 ఎకరాల్లో, సుమారు 22,523 ఎకరాలు విధి విధానాలకు విరుద్ధంగా అక్రమంగా ఫ్రీహోల్డ్ చేసినట్లు గుర్తించింది. ప్రభుత్వ మార్పు తరువాత, ఈ అక్రమాలకు సంబంధించిన ఆధారాలను నాశనం చేయాలనే ఉద్దేశంతో ఏ1 గౌతమ్ తేజ్, ఏ3 వి. మాధవరెడ్డి, ఏ4 తుకారాంలతో కలిసి కార్యాలయానికి నిప్పు పెట్టించినట్లు విచారణలో సీఐడీ అధికారులు తేల్చారు. కాగా.. గతేడాది ఫైళ్ళ దహనం కేసులో ఏ2 నిందితుడుగా మురళిపై కేసు నమోదు అయ్యింది. ముందస్తు బెయిల్ కోసం మురళి హైకోర్టును ఆశ్రయించగా.. కోర్టు తిరస్కరించింది. దీంతో సుప్రీం కోర్టు వెళ్లి మధ్యంతర బెయిల్ పొందారు మురళి. అయితే గత జులై 8న తిరుపతిలో మురళిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. కానీ.. సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ ఉందని వెంటనే విడుదల చేశారు. ఈ క్రమంలో తాజాగా మురళి ముందస్తు బెయిల్ను సుప్రీం కోర్టు రద్దు చేయడంతో.. వెంటనే అతడిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు.

# రామచంద్రనగర్‌లో పోషణపై అవగాహన కార్యక్రమం

మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం మండల రామచంద్రనగర్ సచివాలయం-2లో 8వ రాష్ట్ర పోషణ మహోత్సవం సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ సుమిత్రమ్మ తల్లులకు పిల్లల పోషణపై అవగాహన కల్పించారు. స్థూలకాయం నియంత్రణ, నూనె వినియోగం, బాల్య సంరక్షణ, విద్యా పోషణ వంటి అంశాలను వివరించి కమ్యూనిటీ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సుస్మిత, సీఓహెచ్ రేష్మ పాల్గొన్నారు.



# కిర్లంపూడిస్వస్తినారి సశక్తి పరివార్ వైద్య శిబిరం

కాకినాడ(విజయసారథి):కాకినాడ జిల్లా కిర్లంపూడి స్థానికపంచాయతీ కార్యాలయం వద్దస్వస్తినారి సశక్తిపరివార్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారంకిర్లంపూడి పరిధిలో కిర్లంపూడి లో జరిగిన కార్యక్రమంలో అసంక్రమిత వ్యాధుల బారిన పడకుండా గ్రామీణ మహిళా మణులను పరిరక్షించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృత నిశ్చయంతో ఉన్నాయని జగపతినగరం గ్రామ సర్పంచ్ గుడాల శ్రీ లతా రాంబాబు వివరించారు. కిర్లంపూడి మండలం కిర్లంపూడి గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు యొక్క ఆదేశాల మేరకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు ఏర్పాటు చేసిన అసంక్రమిత స్వస్థ్ నారీ సశక్తి పరివార్ అభియన్ స్క్రీనింగ్ రెండవ మెడికల్ క్యాంపు కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్య అతిథిగా విచ్చేసి స్థానికులను ఉద్దేశించి ఆమె పైవిధంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక పంచాయితీ కార్యాలయం కిర్లంపూడి పి.హెచ్.సి ప్రధాన వైద్యాధికారి బి. రాంబాబు నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా గ్రామం నలుమూలల నుండి అధిక సంఖ్యలో మహిళలు ఈ శిబిరానికి విచ్చేసి స్థానికంగా ఆరోగ్య సిబ్బంది చేపట్టిన నోటి క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ గర్భాశయ క్యాన్సర్ వంటి పరీక్షలను ఉచితంగా చేయించుకున్నారు. ఈ సందర్భంగా జగపతినగరం గ్రామ సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు కాకినాడ జిజిహెచ్ నుండి విచ్చేసిన ప్రముఖ మహిళల, పిల్లలు యొక్క ఆరోగ్యం పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా వైద్యురాలు సాయి హేమాంజలి, సి హెచ్ ఓ జ్యోతి, వీ హెచ్ ఎన్ కాశీ అన్నపూర్ణ, హెచ్ ఎన్ రమణమూర్తి,అనంతలక్ష్మి, గణపతి,దేవి,రమ్యలు ఆశ కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# దుర్గ్గామాత నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

## నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్

కర్నూల్ సెప్టెంబర్. 19కర్నూలు నగరంలో అక్టోబర్ 2న జరగనున్న దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని శ్రద్ధగా, సక్రమంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన సంకల్‌బాగ్ వద్ద ఉన్న దుర్గా ఘాట్‌ను పరిశీలించారు. అక్కడ వెంటనే పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని, ఘాట్ పరిసరాల్లో పారిశుద్ధ్యాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. అలాగే, ఘాట్ వైపు వచ్చే రహదారులపై ఉన్న విద్యుత్ దీపాలను మరమ్మత్తు చేసి వెలుగులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డా. విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డీఈఈ గంగాధర్, ఏఈ వైష్ణవి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# పేద ప్రజల సొంతింటి కల నెరవేరాలి



బోధన్(విజయసారథి): శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏవో ని కలసి వినతి పత్రం ఇచ్చిన బిఆర్ఎస్ నాయకులుగత ప్రభుత్వం పేదప్రజల సొంత స్థలం కల నెరవేరాలనే సంకల్పంతో ప్రభుత్వం ఒక జీవో 58.59 తీసుకురావడం జరిగింది.అలాగే చాలా మంది పేద ప్రజలు దరఖాస్తులు చేయడంతో పాటు తమ దగ్గర ఉన్న దస్తవేజులు అన్ని బోధన్ అధికారాలకు ఇవ్వడం జరిగింది.దయచేసి బోధన్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు,షెడ్లు వేసికొని గత 20,30 సంవత్సరాలుగా నివాసం ఉంట్టున్న పేద కుటుంబాలకు మానవతా దృకృథంతో వారికి పట్టాలు ఇప్పించాలని కోరారు. జర్నలిస్టు లకు గత ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగింది కాని పట్టాలు ఇవ్వడంలో జాప్యం జరగడం వల్ల వారికి స్థల పట్టాలు ఇవ్వలేదు. వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, కొంతమంది ప్రెస్ వారికి ఇంటి స్థలాలు దొరకలేదు వారికికూడా ఇవ్వాలి, పట్టాలు కూడా ఇవ్వాలని . బోధన్ పట్టణంకు ప్రత్యేకంగా ఉన్న 194 జీవోలో కూడా పట్టణలో గోసంగి బస్తీ రాకాసిపెట్, గాంధీ నగర్, ఆచంపల్లి, ఆటోనగర్ ఇతర వార్డులో ప్రజలకు రిజిస్ట్రేషన్ లు కూడా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ బిఆర్ఎస్ నాయకులు పెరక రామకృష్ణ,నాగుల రవిశంకర్ గౌడ్,షైక్ మహమ్మద్,కొండం సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృత దేహం లభ్యం




నిజామాబాద్(విజయసారథి):నిజామాబాద్ జిల్లాలోని నవీపేట్ మండలం నాగేపూర్ గ్రామంలో గుర్తుతెలియని మృతదేహం కలకలం రేపింది. నిజామాబాద్ జిల్లా నవపేట్ మండలం నాగేపూర్ గ్రామంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం సంచిలో లభ్యం అయింది. ఈ సంఘటన శుక్రవారంవెలుగు చూసింది. నాగేపూర్ శివారు గుట్టలో సుమారు 25 నుంచి 30 సంవత్సరాల వయసు గల మృతదేహం సంచిలో ఉన్నట్లు గుర్తించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు, నవీపేట్ పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని విచారణ జరుపుతున్నారు మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఎముకల గూడు బట్టలు మాత్రమే మిగిలాయి గుర్తు తెలియని వ్యక్తులు యువకుడిని హత్య చేసి ఆనవాళ్లు గుర్తించకుండా ఉండడానికే సంచిలో పెట్టి గుట్టలో పడేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు, ఇటీవల కాలంలో మిస్సింగ్ కేసులను పరిశీలించి విచారణ జరుపుతున్నట్లు నిజామాబాద్ నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్ తెలిపారు.

# రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## పనులు పూర్తి అయ్యాక బిల్లులు నెలలోపు ఖచ్చితంగా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలి

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం(విజయసారథి):జిల్లాలో రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, పనులు పూర్తి అయ్యాక బిల్లులు నెలలోపు ఖచ్చితంగా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఆర్.అండ్.బి, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్, ఎంఎస్ఐడిసి, సమగ్ర శిక్ష, హౌసింగ్, ఇతర ఇంజనీరింగ్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న వివిధ రకాల పనుల్లో ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. పనులు పూర్తి అయ్యాక నెల దాటి ఒక్క బిల్ పెండింగ్ ఉండడానికి వీలు లేదన్నారు. కింద స్థాయిలో నెలదాటి అధికారుల దగ్గర ఉండరాదని, ఆన్ లైన్ లో బిల్ అప్లోడ్ చేయాలన్నారు. ఇందులో ఏదైనా తేడా కనిపిస్తే ఉపేక్షించేది లేదన్నారు. నెలకొకసారి ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. వచ్చే నెలకు సంబంధించి ఆర్.అండ్.బి పరిధిలో లక్ష్యం నిర్దేశించుకుని రహదారుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు పనుల వారిగా వివరాలు, ఎంత విలువైన పని పూర్తి చేశారు, ఎంత బిల్లు అప్లోడ్ చేశారు అనేది తెలపాలన్నారు.ఆర్.అండ్.బి శాఖ పరిధిలో జాతీయ, రాష్ట్ర రహదారుల గురించి ఎస్ఈ వివరించారు. జాతీయ రహదారి ఎన్.హెచ్44, ఎన్.హెచ్42, ఎన్.హెచ్544డి, ఎన్.హెచ్544డిడి మరియు ముఖ్యమైన రహదారుల గురించి తెలిపారు. ఆర్.అండ్.బి పరిధిలో మంజూరైన ఎండిఆర్ పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు.పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి ఎన్ఆర్ఈజిఎస్ కింద సిసిరోడ్లు, బిటిరోడ్ల నిర్మాణాలను ప్రభుత్వం ప్రాధాన్యతగా చేపట్టడం జరుగుతోందని, ప్రత్యేక దృష్టి పెట్టి మంజూరైన పనులు పూర్తి చేయాలని ఎస్ఈని ఆదేశించారు. పిఎంజిఎస్వై 1 మరియు 3 కింద చేపట్టిన బ్రిడ్జిలు, రోడ్డు పనులు, మిగిలిపోయిన బ్రిడ్జిల పనుల్లో పురోగతి తీసుకురావాలన్నారు. కాంట్రాక్టర్లకు అవసరమైన సహకారం అందించి పనులు పూర్తి చేసేలా చూడాలన్నారు. ఎన్ఆర్ఈజిఎస్, పిఎంజిఎస్వై, ఎంపీ ల్యాడ్స్, 15వ ఫైనాన్స్, డిఎంఎఫ్ పనులకు సంబంధించి మొదలుకాని పనులు ఉండడానికి వీలు లేదని, ఎప్పటికప్పుడు పురోగతి రావాలని, బిల్లులు పెండింగ్ ఉండరాదన్నారు. పనులను వారానికొకసారి మానిటర్ చేయాలని, వచ్చే సమావేశానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు.ఆర్డబ్ల్యుఎస్ శాఖకు సంబంధించి జల్ జీవన్ మిషన్ కింద 798 పనులు మంజూరు కాగా, ఇప్పటివరకు 410 పనులు పూర్తి కాగా, 354 పనులు పురోగతిలో ఉండగా, వాటిని వేగంగా చేపట్టాలన్నారు. డిఎంఎఫ్ గ్రాంట్ కింద, ఉపాధి హామీ కింద చేపట్టిన సిసి ఓపెన్ డ్రైన్ సిస్టం పనులు మొదలుకానివి మొదలు పెట్టాలని ఆదేశించారు. ఏపీ మెడికల్ సర్వీసెస్ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎపిఎంఎస్ఐడిసి) పరిధిలో నాబార్డ్ కింద చేపట్టిన సిహెచ్సిలు, ఏరియా ఆసుపత్రుల అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని, మెడికల్ కళాశాల విస్తరణ పనులు చేపట్టేలా దృష్టి సారించాలన్నారు. సమగ్ర శిక్ష కింద కేజీబీవీలలో చేపడుతున్న డార్మెటరీ పనులను పూర్తి చేసేందుకు కార్యచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. పీఎంశ్రీ కింద జిల్లాలో 42 పాఠశాలలు ఉండగా, ఆయా పాఠశాలల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్ తయారు



చేయాలని, ఇందుకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో వర్క్ షాప్ నిర్వహించాలన్నారు. పబ్లిక్ హెల్త్ కింద అమృత్ 1లో భాగంగా చేపడుతున్న తాడిపత్రి, గుంతకల్లు వాటర్ సప్లై ఇంప్రూవ్మెంట్ స్కీమ్ ల కింద వేగవంతంగా పనులను పూర్తి చేయాలని, ఇందుకు సంబంధించి వచ్చే వారంలో సంబంధిత కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించాలన్నారు. హౌసింగ్ శాఖ కింద అక్టోబర్ 2వతేదీ నాటికి జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ప్రతివారం లక్ష్యం నిర్దేశించుకుని పనులు చేపట్టాలని, ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. టిడ్కో పరిధిలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడం, ఇళ్లలో మౌలిక వసతులు కల్పించడం చేపట్టాలని, ఇందుకు సంబంధించి మున్సిపల్ కమిషనర్ లతో సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. జాతీయ రహదారులకు సంబంధించి పెండింగ్ ఉన్న భూసేకరణ పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, పీఆర్ ఎస్ఈ సుబ్బారాయుడు, హౌసింగ్ పిడి శైలజ, ఎన్.హెచ్ పిడి తరుణ్, పబ్లిక్ హెల్త్ ఈఈ ఆదినారాయణ, ఎపిఎంఎస్ఐడిసి ఈఈ శ్రీనివాసులు, ఆర్.అండ్.బి ఈఈ రాజగోపాల్, డిఈ కాటమయ్య, టిడ్కో ఈఈ సుధారాణి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సూక్ష్మ-క్షేత్రస్థాయిలో ప్రణాళికలు

## భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి

## టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్

తిరుపతి(విజయసారథి);తిరుమల పవిత్రత కాపాడటమే కాకుండా సాధారణ భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడం ముఖ్య లక్ష్యంగా పని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సూక్ష్మ, క్షేత్రస్థాయి ప్రణాళికలు రూపొందించి భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని టీటీడీ ఈవో శ్రీ అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు.తిరుమల అన్నమయ్య భవన్ లో ఆయన టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, టీటీడీ వివిధ విభాగాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను వివరించారు.సమావేశంలోని ముఖ్యాంశాలు: – 2025 సాలకట్ల బ్రహ్మోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి.– జిల్లా పాలన, పోలీసులతో కలిసి సూక్ష్మ– క్షేత్రస్థాయి ప్రణాళికలు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చినప్పటికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా పాల్గొనగలిగేలా సమన్వయంతో ఏర్పాట్లు.– ఇప్పటికే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, ఆభరణాల శుభ్రత, వాహనాల ట్రయల్ రన్ పూర్తి.– ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహన సేవలు. సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు గరుడసేవ.– ధ్వజారోహణం రోజు (సెప్టెంబర్ 24) రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పణ. సెప్టెంబర్ 25న పిఏసి–5ను ప్రారంభం.– సివిల్ ఇంజినీరింగ్ పనులకు రూ.9.50 కోట్లు, విద్యుద్దీపాలంకరణకు రూ.5.50 కోట్లు కేటాయింపు. దాతల విరాళాల ద్వారా రూ.3.50 కోట్లతో పుష్పాలంకరణ.– పుష్పాలంకరణకు 60 టన్నుల పుష్పాలు వినియోగం.– బ్రహ్మోత్సవ రోజుల్లో సిఫార్సు లేఖల ద్వారా గదుల కేటాయింపులు రద్దు. ఈ సమయంలో 3500 గదులు ఆఫ్‌లైన్‌లో సాధారణ భక్తులకు మాత్రమే కేటాయింపు.– భక్తులు వాహన సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించేందుకు ఈ ఏడాది 36 ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు.– 1.16 లక్షల ప్రత్యేక దర్శన టికెట్లు, రోజూ 25 వేల స్లాట్ టోకెన్లు (గరుడసేవ మినహా) విడుదల. అన్ని ప్రివిలేజ్ దర్శనాలు రద్దు. వీఐపీ బ్రేక్ దర్శనం స్వయంగా విచ్చేసే ప్రోటోకాల్ ప్రముఖులకే పరిమితం.– రోజూ 8 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్.– 20 హెల్ప్ డెస్కులు ఏర్పాటు. ప్రతి గ్యాలరీలో భక్తుల అభిప్రాయాలను సేకరించేందుకు శ్రీవారి సేవకులు ప్రత్యేకంగా నియామకం.– గరుడసేవ రోజున భక్తులకు 14 రకాల వంటకాలు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కేంద్రంలో రోజూ ఉదయం 8 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు అన్నప్రసాద వితరణ.– తిరుమలలో 24 ప్రాంతాల్లో సుమారు 4000 వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు.– తిరుపతిలో అలిపిరి లింక్ బస్‌స్టాండ్, నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్, ఇస్కాన్ గ్రౌండ్, ఎస్వీ మెడికల్ కాలేజ్ గ్రౌండ్, భారతీయ విద్యాభవన్ గ్రౌండ్, దేవలోక్, ఏపీ టూరిజం ఓపెన్ ఏరియాల్లో మొత్తం 5250 ద్విచక్ర వాహనాలకు, 2700 కార్లకు పార్కింగ్ స్థలం కేటాయింపు.– పార్కింగ్ ప్రదేశాల నుండి తిరుమలకు ఆర్టీసీ బస్సులు. సాధారణ రోజుల్లో ఆర్టీసీ బస్సుల ద్వారా 1900 ట్రిప్పులు, గరుడసేవ రోజున 3200 ట్రిప్పులు తిరిగేందుకు ఏర్పాట్లు.– 2000 మంది టీటీడీ భద్రతా సిబ్బంది, 4700 పోలీసు సిబ్బంది, 450 సీనియర్ అధికారులు విధులు.– 3500 మంది శ్రీవారి సేవకుల ద్వారా భక్తులకు సేవలు.– 3000 సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం.– పారిశుధ్యం కోసం 2300 సిబ్బందితో పాటు, 960 మంది అదనపు సిబ్బంది నియామకం.– కల్యాణకట్టలో భక్తుల తలనీలాల సమర్పణకు అందుబాటులో 1150 మంది క్షురకులు.– గతంలో ఎన్నడూ లేని విధంగా 28 రాష్ట్రాల నుండి వచ్చిన 298 బృందాల ప్రదర్శనలు.– గరుడసేవ రోజున 20 రాష్ట్రాల నుండి వచ్చిన 37 బృందాలు సంప్రదాయ, ఆధ్యాత్మిక కళారూపాల ప్రదర్శన.– భక్తులకు వైద్య సేవలు అందించేందుకు 60 డాక్టర్లు, 60 మంది పారా మెడికల్ సిబ్బంది.– అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 14 అంబులెన్స్ లు ఏర్పాటు.ఈ సమావేశంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య, జేఈవో వీరబ్రహ్మం, ఎస్పీ సుబ్బరాయుడు, సిఈ సత్య నారాయణ, తిరుమల ఏఎస్పీ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మాతా-శిశు మరణాలను జీరో స్థాయికి తీసుకురండి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల(విజయసారథి):జిల్లాలో మాతా–శిశు మరణాలను గణనీయంగా తగ్గించి జీరో స్థాయికి తీసుకురావాలని వైద్య, స్త్రీ శిశు సంక్షేమ అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మొదటి త్రైమాసికంలో జరిగిన మాతా–శిశు మరణాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజ కుమారి మాట్లాడుతూ జిల్లాలో మాతా–శిశు మరణాలకు సంబంధించి ఏ ఒక్క మరణం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్య, స్త్రీ శిశు సంక్షేమ అధికారులను ఆదేశించారు. ప్రతి గర్భిణీ సురక్షిత ప్రసవానికి హామీ ఇవ్వడం, శిశువుల ఆరోగ్య రక్షణ కల్పించడం ఆరోగ్య, శిశు సంక్షేమ శాఖలు అత్యంత ప్రాధాన్యతగా భావించి వైద్య సేవలు అందించాలన్నారు. జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్ నుండి జూన్ మాసం వరకు ఒక మాతృ మరణం, మూడు శిశు మరణాలు జరగడం అత్యంత విచారకరమన్నారు. కేసు మానిటరింగ్ ప్రాపర్‌గా లేకపోవడం, కుటుంబ సభ్యులకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించకపోవడం వలననే మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యతతో చూడాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఉద్యోగి తమ విధులను పర్ఫెక్ట్‌గా నిర్వహిస్తూ ద బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇవ్వాలన్న తపన ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆమె స్పష్టం చేశారు. ఒక మాతృ మరణం సంభవించి తల్లి లేని పిల్లను చేశామంటే అది ఎంత



బాధాకరమో ఒక్కసారి ఆలోచించాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. చెంచు గూడెంలలో ఆరోగ్య కార్యకలాపాలలో ప్రగతి తీసుకురావాలని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రతి అంశంలో ఐవిఆర్ఎస్, వాట్సాప్, క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలను సేకరిస్తోందని వాటి ఆధారంగా జిల్లాలకు ర్యాంకులు కేటాయిస్తోందని ఈ విషయాన్ని గుర్తించి ప్రతి ఉద్యోగి తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.మాతృ, శిశు మరణాల వారీగా కలెక్టర్ సమీక్షిస్తూ గర్భధారణ ప్రారంభం నుండి డెలివరీ వరకు ప్రతీ దశలో అంగన్‌వాడీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్ల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. గర్భిణీలకు రెగ్యులర్‌గా ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందజేయడంతో పాటు పోషకాహార ప్యాకేజీలు తప్పనిసరిగా అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రక్తహీనత సమస్యను నివారించడమే కాకుండా గర్భిణీల రక్తపోటు, బరువు, ఆరోగ్య స్థితిని నిరంతరం తనిఖీ చేయాలని ఆదేశించారు. పీహెచ్సీలు, సిహెచ్సిలు, జిల్లా ఏరియా ఆసుపత్రుల మధ్య రిఫరల్ సిస్టమ్ సజావుగా పనిచేయాలన్నారు. జిల్లాలో మాతా–శిశు మరణాల నియంత్రణకు అధికారులందరూ పూర్తి స్థాయి బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే త్రైమాసికంలోఏ ఒక్క మరణం లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో డా. వెంకటరమణ, స్త్రీ శిశు సంక్షేమ అధికారి లీలావతి, డిసిహెచ్ఎస్ ఓ. లలిత, డిఐఓ సుదర్శన్ రావు, సంబంధిత మెడికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేటాయించిన స్థలానికి ధ్రువపత్రాలు ఇవ్వాలి అని కోరుతూ వినతిపత్రం

మదనపల్లి(విజయసారథి):మదనపల్లె సబ్ కలెక్టర్ చల్ల కళ్యాణి,తహసిల్దార్ ని అనాధాశ్రమం కు కేటాయించిన స్థలానికి అలినేషన్ కోసం కలిసిన చైతన్య సర్వీస్ సొసైటీ ఫౌండర్ ఎంపీ ఆనందన్,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ బృందం.నేడు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ తో కలిసి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,మదనపల్లి తహసిల్దార్ ని మర్యాదపూర్వకంగా కలిసి సంస్థకు కేటాయించిన స్థలం అలినేషన్ కొరకు వినతి పత్రం సమర్పించడం జరిగినది. గత 15 సంవత్సరాలుగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చే నడపబడుతున్న అనాధాశ్రమం వృద్ధాశ్రమం ముత్తు ఆంగ్ల మధ్య పాఠశాలలు కేవలం అద్దె భవనాల లోనే నడుస్తున్నాయని విధాత లాంటి దాతల యొక్క సహాయ సహకారాలు తో మాత్రమే సంస్థ మనుగడ సాగిస్తున్నదని కావున ప్రతి నెల అద్దె,విద్యుత్తు, నీరు,ఇతర అవసరాలకు వేలాది రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తుందని పిల్లలు తొంబై ఎనిమిది మంది ఉన్న నేపథ్యంలో సరైన వసతులు కల్పించలేకపోతున్నామని ప్రభుత్వం తమకు బికె పల్లి లో కేటాయించిన స్థలానికి తగిన ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసి అందజేసి తమ ఆశ్రమం మనుగడ కొరకు,98 మంది విద్యార్థిని,విద్యార్థులు, 11 మంది వృద్ధులు తల దాచుకోవడానికి దయతో వీలైనంత త్వరగా అలినేషన్ కల్పించి ఆదుకోగలరని వినతి పత్రములు సబ్ కలెక్టర్, స్థానిక తహసిల్దార్ కి విన్నవించారు. ఈ కార్యక్రమం నందు అడ్మిన్ డైరెక్టర్ డా,జివిఎస్ బాబు, సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ కవితా రాణి, ముత్తూ ఆంగ్ల మాధ్యమ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P,
PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com